*With best compliments from :*




201, 2nd Floor, above Food World Super Market
West Marredpally, Secunderabad - 500 026.
PH. : 040 - 2780 1025, 2780 0226

# పద్మముఖి

## జ్యోతిర్వాస్తు నిలయము

డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి గారి "పద్మముఖి జ్యోతిర్వాస్తు నిలయము" ద్వారా మీ జీవితంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యలకు, వాస్తు పరమైన సందేహాలకు జాతక చక్రం పరిశీలించి పరిహార ప్రక్రియల ద్వారా పరిష్కార మార్గాలు సూచిస్తారు.మీ పేరు, పుట్టిన ప్రదేశము, సమయము మరియు ప్రశ్నలు (మూడు నుంచి ఐదు) వివరంగా వ్రాస్తూ ఈ క్రింది చిరునామాకు పంపగలరు. రిజిస్టర్డ్ పోస్టు / కొరియర్ ద్వారా మీ జాతక వివరములను పంపగలము (పోస్టు ఖర్చులు అదనం).

2-2-1144/19/సి-101, న్యూ నల్లకుంట,
హైదరాబాద్ - 500 044.
ఫోన్ : 040 - 6456 6463, 6456 6464
సెల్ : 98492 50852, 93930 07560
www.padmajaastro.com

అపాయింట్‌మెంట్ ద్వారా సంప్రదించగలరు.

గురుదేవులు
**డా॥ సి.వి.బి. సుబ్రహ్మణ్యం,** డీన్ - జ్యోతిష శాఖ,
శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్
గారి దివ్య ఆశీస్సులతో....



## ఈడ్పుగంటి వారి

## శ్రీ నందన నామ సంవత్సర

# రాశిఫలాలు

## 2012 - 2013

| | | | |
|---|---|---|---|
| మీనం | మేషం | వృషభం | మిథునం |
| కుంభం |  | | కర్కాటకం |
| మకరం | | | సింహం |
| ధనుస్సు | వృశ్చికం | తుల | కన్య |

పంచాంగ కర్త
విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి తొలి మహిళా జ్యోతిష, వాస్తు పట్టభద్ర, జాతీయ అవార్డు గ్రహీత



జ్యోతిష కళానిధి, జ్యోతిష రత్నాకర, జ్యోతిష చూడామణి,
జ్యోతిష దీప్తి, జ్యోతిర్వాస్తు విజ్ఞాన దీపిక
**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**
ఎం.ఎస్సీ (గణితం), ఎం.ఎడ్., ఎం.ఏ. (తెలుగు),
ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ. (జ్యోతిషం), ఎం.ఏ. (ఫిల్)
పి.జి. డిప్లొమా (ఇంజనీరింగ్ వాస్తు), ఎం.ఫిల్., పి.హెచ్.డి.

Dr. Eduppuganti Padmaja Rani

## అర్చన



కీ.శే. శ్రీ పిశిపాటి సూర్యనారాయణమూర్తి, ఎం.ఏ., (ఇంగ్లీషు), ఎల్.ఎల్.బి. అడ్వకేట్, రాజమండ్రి

కీ.శే. శ్రీమతి పిశిపాటి దుర్గాకుమారి, ఎం.ఏ(గణితం), ఎం.ఏ.(తెలుగు), ఎం.ఎడ్. రిటైర్డ్ ప్రిన్సిపాల్, నిడదవోలు

నాకీ జన్మలో సంస్కారం అందించిన

మాతా పితరులకు

పుస్తక పుష్పార్చన

పంచాంగ కర్త

**డా॥ ఈడుప్పుగంటి పద్మజారాణి**

## రచయిత్రి పరిచయం

| | | |
|---|---|---|
| పేరు | : | **డా॥ ఈడుప్పుగంటి పద్మజారాణి** |
| వృత్తి | : | ప్రిన్సిపాల్ బి.ఎడ్. కళాశాల, హైదరాబాద్ |
| ప్రవృత్తి | : | పద్మముఖి జ్యోతిర్వాస్తు నిలయం... కన్సల్టెంట్ |
| భర్త | : | శ్రీ ఈడుప్పుగంటి నందగోపాల్, ఎం.ఎస్సీ, ఎం.బి.ఎ., సీనియర్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హైదరాబాద్. |
| సంతానం | : | చి॥ ఈడుప్పుగంటి హరిహర్ నందన్ (3 సం॥) |
| విద్య | : | ఎం.ఎస్సీ (గణితం), ఎం.ఎడ్, ఎం.ఏ. (తెలుగు), ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ. (జ్యోతిషం), ఎం.ఏ. (ఫిలాసఫీ), బి.ఎల్., బి.ఎడ్. (థర్డ్ మెథడ్), ఎం.సి.వై.టి (యోగా), పి.జి. డిప్లొమా (ప్రొఫెషనల్ కౌన్సిలింగ్), ఎం.ఫిల్. (ఎడ్యు), పి.జి. డిప్లొమా (జ్యోతిర్వాస్తు), పి. హెచ్.డి. |
| గౌరవ డాక్టరేట్ | : | ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ ఫ్లోరిడా (అమెరికా) (జ్యోతిషంలో అంతర్జాతీయ స్థాయిలో) |
| ఇతర రంగములు | : | ఆధ్యాత్మిక, యోగా, సాహిత్య, జ్యోతిష, వాస్తు, సంఖ్యా శాస్త్రాలు, జ్యోతిష వాస్తు ద్వారా ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ |
| పరిశోధనా రచనలు | : | జ్యోతిష, వాస్తు శాస్త్రాలలో అనేక పరిశోధనలు ప్రచురించబడ్డాయి. |
| ముద్రిత రచనలు | : | నటులు – జాతక యోగాలు, యోగులు – యోగ జాతకులు, శ్రీ ఖర నామ సంవత్సర పంచాంగం, 2012 తెలుగు క్యాలెండర్, శ్రీ నందన నామ సంవత్సర పంచాంగం |
| ప్రస్తుతం | : | సూర్య దినపత్రికలో జాతకం, గ్రహఫలాలు అర్చికలు |
| అవార్డులు/టైటిల్స్ (జ్యోతిషంలో) | : | జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్ వారి బంగారుపతకం, కులపతి స్మారక పురస్కార్, జ్యోతిర్ వాస్తు ప్రజ్ఞా విశారద, జ్యోతిష విశ్వ విజయ్, సంకట మోచనాచార్య |

Dr Edupuganti Padmaja Rani

**ఓమ్**

# ఈడ్పుగంటివారి

# శ్రీ నందననామ సంవత్సర

# రాశిఫలాలు

# 2012 - 2013

పంచాగకర్త


**విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి తొలి మహిళా జ్యోతిష, వాస్తు పట్టభద్ర, జాతీయ అవార్డు గ్రహీత**

**జ్యోతిష కళానిధి, జ్యోతిష రత్నాకర, జ్యోతిష చూడామణి, జ్యోతిష దీప్తి, జ్యోతిర్వాస్తు విజ్ఞానదీపిక**

**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**

ఎమ్.ఎస్సీ. (గణితం), ఎం.ఇడి., ఎం.ఎ. (తె.), ఎం.ఎ. (సంస్కృతం), ఎం.ఎ. (తత్త్వ),
ఎం.ఎ (జ్యోతిషం-గోల్డ్‌మెడల్), పి.జి.డిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), ఎం.ఫిల్., పిహెచ్.డి.


**మూల్యం : అమూల్యం**




**హెచ్.ఎన్.పబ్లికేషన్స్**

**న్యూనల్లకుంట, హైదరాబాద్ - 500 044, సెల్ : 9849250852**


రాశిఫల పాఠక మహాశయులకు,

నమస్సుమాంజలులు. నేను ఈ నందననామ సంవత్సరము నుంచి ఇక ప్రతి సంవత్సరము గోచారరీత్యా పన్నెండు రాశులయొక్క ఫలితాలను కలిపి ప్రత్యేకముగా ప్రచురింప దలచుకున్నాను అని తెలియచేయుటకు సంతోషిస్తున్నాను. ఈ చిన్న పుస్తకములో ద్వాదశ రాశులకు సంబంధించిన సంవత్సర ఫలితాలను, మాసవారిగా కూడా వివరంగా సంపూర్ణంగా తెలియచేశాను. నామ నక్షత్ర పట్టికను ఇస్తూ, సులభశైలిలో రుద్ర నమక త్రిశతీ నామావళిని, అతి ముఖ్యమైన శ్లోకాలను ఇందులో పొందుపరిచాను. ఇవన్నీ కూడా అద్భుతమైన, తేలికగా అవగాహన చేసుకోగలిగిన పరిహారాలు కనుక మీరు అర్థం చేసుకొని, పాటించి చక్కని ఫలితాలను పొందగలరని విశ్వసిస్తున్నాను. ముఖ్యంగా తెలియచెప్పేది ఏమిటంటే వ్యక్తి యొక్క వ్యక్తిగత జాతకాలను అంటే వ్యక్తి పుట్టిన సమయం, స్థలం, సంవత్సరము ఆధారంగా నిర్మించబడే జన్మకుండలి ద్వారా, నడిచే దశలను, అంతర్దశలను గమనించుకుంటూ, దానితోపాటుగా ఈ గోచార ఫలితాలను జతపరచి చూచుకొనవలెనని మనవి. చాలామందికి తమ సంపూర్ణ జన్మకుండలి తెలియక కేవలం తమ నక్షత్రము, నామ నక్షత్రము తెలిసి కేవలం రాశి ఫలితాలపై ఆధార పడినపుడు అందలి దోష కాలాలకు గాభరాపడవద్దని విన్నపము. అంటే ఎవరిదన్నా ఉదాహరణకి రేవతి నక్షత్రం అంటే మీనరాశి కనుక, మరియు అష్టమశని అయినందు వలన కేవలం ఆ దోష కాలానికే ఖంగారు పడకుండా తమ తమ వ్యక్తిగత జాతకాలను సైతం తెల్సుకొని నడిచే దశలు, అంతర్దశలు మొదలైనవి బలంగా ఉన్నపుడు అంతగా ఆందోళన చెందాల్సిన పనిలేదు. అలాగే వ్యక్తికి జాతకంతోపాటుగా వాస్తు ప్రభావం కూడా వుంటుంది కనుక ఏదన్నా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే అన్ని విధాలుగా జాతక, వాస్తు దోషాలను సరిదిద్దుకొని సరియైన సమయంలో అవి అధిగమించే ప్రయత్నం చేయాలి. వ్యక్తిగత జాతకంలో ఈ రాశి ఫలితాలను ఒక భాగంగా గమనించి, దాని ప్రకారము సంపూర్ణంగా పరిహారాలను పాటిస్తే, ఎదురయ్యే ఇబ్బందులను చక్కగా పరిష్కరించుకోగలము. **శ్రీ ఖరనామ** సంవత్సరములో విడుదలైన మా **'ఈడ్పుగంటివారి పంచాంగం'** లాగానే ఇపుడు విడుదల చేస్తున్న ఈ **రాశిఫలాలను** మరియు **నందననామ** సంవత్సర **'ఈడ్పుగంటివారి పంచాంగాన్ని'** తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తూ శెలవ్.

**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**

హైదరాబాద్


Dr Edupuganti Padmaja Rani

# నవగ్రహ మండల ధ్యాన శ్లోకము

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురుశుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# నవగ్రహ స్తోత్రములు

రవి : జపాకుసుమ సంకాశం । కాశ్యపేయం మహాద్యుతిం
తమోరిం సర్వపాఘ్నుం । ప్రణతోస్మి దివాకరం॥ 6 వేలు

చంద్ర : దధి శంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం
నమామి శశినం సోమం । శంభోర్మకుట భూషణం ॥ 10 వేలు

కుజ : ధరణీగర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।
కుమారం శక్తి హస్తం । తం మంగళం ప్రణమామ్యహం ॥ 7వేలు

బుధ : ప్రియంగు కలికాశ్యామం । రూపేణ ప్రతిమం బుధం
సౌమ్యం సత్వగుణోపేతం । తం బుధం ప్రణమామ్యహం ॥ 17 వేలు

గురు : దేవానాంచ ఋషీనాంచ । గురుం కాంచనసన్నిభం
బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిం॥ 16 వేలు

శుక్ర : హిమకుంద మృణాళాభం । దైత్యానాం పరమంగురు
సర్వశాస్త్ర ప్రవక్తారం । తం భార్గవం ప్రణమామ్యహం ॥ 20 వేలు

శని : నీలాంజన సమాభాసం । రవిపుత్రం యమాగ్రజం
ఛాయామార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరం ॥ 19 వేలు

రాహు : అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్ధనం
సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహం ॥ 18 వేలు

కేతు : పలాశ పుష్ప సంకాశం । తారకాగ్రహ మస్తకం
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహం ॥ 7 వేలు



# శ్రీ రుద్రనమక త్రిశతీ నామావళి

ఈ నామావళితో శివునికి అభిషేకం చేసి అరకేజీ నల్ల నువ్వులతో పూజ చేసి పావుకేజి బెల్లం నివేదించి ఆ నువ్వులు బెల్లం కలిపి చిమ్మిలిగా ఆవుకి పెట్టడం మంచిది. దాని వలన సకల పాపపరిహారం, సర్వరోగ నివారణ, అపమృత్యు దోషనివారణ, సకలశుభాలు చేకూరుతాయి. ఏలినాటి శని, అష్టమశని, అర్ధాష్టమశని, శనిదశాదోష నివారణ పొందవచ్చు.

ఓం రుద్రమన్యవే నమః
ఓం రుద్రేషవే నమః
ఓం రుద్రధన్వనే నమః
ఓం రుద్రబాహుభ్యాం నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం మధుషే నమః
ఓం తేభోయ నమః
ఓం ఆయుధాయ నమః
ఓం అనాతతాయ నమః
ఓం ధృష్ణవే నమః
ఓం హిరణ్యబాహవే నమః
ఓం సేనాన్యే నమః
ఓం దిశాం చ పతయే నమః
ఓం వృక్షేభ్యో నమః
ఓం హరికేశేభ్యో నమః
ఓం పశూనాం పతయే నమః
ఓం సల్పింజరాయ నమః
ఓం త్విషీమతే నమః
ఓం పథీనాంపతయే నమః
ఓం బభ్లుశాయ నమః
ఓం వివ్యాధినే నమః
ఓం అన్నానాంపతయే నమః
ఓం హరికేశాయ నమః
ఓం ఉపవీతినే నమః
ఓం పుష్టానాంపతయే నమః
ఓం భవస్యహేత్యై నమః
ఓం జగతాం పతయే నమః
ఓం రుద్రాయ నమః
ఓం ఆతతావినే నమః
ఓం క్షేత్రాణాంపతయే నమః
ఓం సూతాయ నమః
ఓం అహంత్యాయ నమః
ఓం వననాంపతయే నమః
ఓం రోహితాయ నమః
ఓం స్థపతయే నమః
ఓం వృక్షాణాంపతయే నమః
ఓం మంత్రిణే నమః
ఓం వాణిజాయ నమః
ఓం కక్షాణాం పతయేనమః
ఓం భువంతయే నమః
ఓం వారివస్కృతాయ నమః
ఓం ఓషధీనాంపతయేనమః
ఓం ఉచ్చైర్ఘోషాయ నమః
ఓం ఆక్రందయతే నమః
ఓం పత్తీనాంపతయే నమః
ఓం కృత్స్నవీతాయ నమః
ఓం ధావతే నమః
ఓం సత్త్వనాంపతయే నమః
ఓం సహమానాయ నమః
ఓం నివ్యాధినే నమః
ఓం ఆవ్యాధినీనాంపతయే నమః
ఓం కకుభాయ నమః
ఓం నిషంగిణే నమః
ఓం స్తేనానాంపతయే నమః
ఓం నిషంగిణే నమః
ఓం ఇషుధిమతే నమః
ఓం తస్కరాణాంపతయే నమః
ఓం వంచతే నమః
ఓం పరివంచతే నమః
ఓం స్తాయూనాంపతయే నమః
ఓం నిచేరవే నమః
ఓం పరిచరాయ నమః
ఓం అరణ్యానాంపతయే నమః
ఓం సృకావిభోయ నమః
ఓం జిఘాగ్ంసద్భ్యో నమః
ఓం ముష్ణతాంపతయేనమః
ఓం అసిమద్భ్యో నమః
ఓం ప్రకృంతానాంపతయే నమః
ఓం ఉష్ణీషిణే నమః
ఓం గిరిచరాయ నమః
ఓం కులుంచానాంపతయే నమః
ఓం ఇషుమద్భ్యో నమః
ఓం ధన్వావిభ్యో నమః
ఓం ఆతన్వానేభ్యో నమః
ఓం ప్రతిదధానేభ్యో నమః
ఓం ఆయచ్ఛద్భ్యో నమః
ఓం విసృజద్భ్యో నమః
ఓం అస్యద్భ్యో నమః
ఓం విధ్యద్భ్యో నమః
ఓం ఆసీనేభ్యో నమః
ఓం శయానేభ్యో నమః
ఓం స్వపద్భ్యో నమః
ఓం జాగ్రద్భ్యో నమః
ఓం తిష్ఠద్భ్యో నమః
ఓం ధావద్భ్యో నమః
ఓం సభాభ్యో నమః



Dr Edupuganti Padmaja Rani

ఓం సభాపతిభ్యో నమః
ఓం అశ్వేభ్యో నమః
ఓం అశ్వపతిభ్యో నమః
ఓం ఆవ్యాధినీభ్యో నమః
ఓం వివిధ్యంతీభ్యో నమః
ఓం ఉగణాభ్యో నమః
ఓం తృగ్ంహతీభ్యో నమః
ఓం గృత్సేభ్యో నమః
ఓం గృత్సపతిభ్యో నమః
ఓం వ్రాతేభ్యో నమః
ఓం వ్రాతపతిభ్యో నమః
ఓం గణేభ్యో నమః
ఓం గణపతిభ్యో నమః
ఓం విరూపేభ్యో నమః
ఓం విశ్వరూపేభ్యో నమః
ఓం మహద్భ్యో నమః
ఓం క్షుల్లకేభ్యో నమః
ఓం రథిభ్యో నమః
ఓం అరథేభ్యో నమః
ఓం రథేభ్యో నమః
ఓం రథపతిభ్యో నమః
ఓం సేనాభ్యో నమః
ఓం సేనానిభ్యో నమః
ఓం క్షత్తృభ్యో నమః
ఓం సంగ్రహీతృభ్యో నమః
ఓం తక్షభ్యో నమః
ఓం రథకారేభ్యో నమః
ఓం కులాలేభ్యో నమః
ఓం కర్మారేభ్యో నమః
ఓం పుంజిష్టేభ్యో నమః
ఓం నిషాదేభ్యో నమః
ఓం ఇషుకృద్భ్యో నమః
ఓం ధన్వకృద్భ్యో నమః
ఓం మృగయుభ్యో నమః
ఓం శ్వనిభ్యో నమః
ఓం శ్వభ్యో నమః

ఓం శ్వపతిభ్యో నమః
ఓం భవాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం శతికంఠాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం వ్యుప్తకేశాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం శతధన్వనే నమః
ఓం గిరిశాయ నమః
ఓం శిపివిష్టాయ నమః
ఓం మీఢుష్టమాయ నమః
ఓం ఇషుమతే నమః
ఓం హ్రస్వాయ నమః
ఓం వామనాయ నమః
ఓం బృహతే నమః
ఓం వర్షీయసే నమః
ఓం వృద్ధాయ నమః
ఓం సంవృధ్వనే నమః
ఓం అగ్రియాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ఆశవే నమః
ఓం అజిరాయ నమః
ఓం శ్రీఘ్రియాయ నమః
ఓం శీభ్యాయ నమః
ఓం ఊర్మ్యాయ నమః
ఓం అవస్వన్యాయ నమః
ఓం స్రోతస్యాయ నమః
ఓం ద్వీప్యాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం కనిష్ఠాయ నమః
ఓం పూర్వజాయ నమః
ఓం అపరజాయ నమః
ఓం మధ్యమాయ నమః

ఓం అపగల్భాయ నమః
ఓం జఘన్యాయ నమః
ఓం బుధ్నియాయ నమః
ఓం సోభ్యాయ నమః
ఓం ప్రతిసర్యాయ నమః
ఓం యామ్యాయ నమః
ఓం క్షేమ్యాయ నమః
ఓం ఊర్వర్యాయ నమః
ఓం ఖల్యాయ నమః
ఓం శ్లోక్యాయ నమః
ఓం అవసాన్యాయ నమః
ఓం వన్యాయ నమః
ఓం కక్ష్యాయ నమః
ఓం శ్రవాయ నమః
ఓం ప్రతిశ్రవాయ నమః
ఓం ఆశుషేణాయ నమః
ఓం ఆశురథాయ నమః
ఓం శూరాయ నమః
ఓం అవభిందతే నమః
ఓం వర్మిణే నమః
ఓం వరూథినే నమః
ఓం బిల్మినే నమః
ఓం కవచినే నమః
ఓం శ్రుతాయ నమః
ఓం శ్రుతసేనాయ నమః
ఓం దుందుభ్యాయ నమః
ఓం అహనన్యాయ నమః
ఓం ధృష్ణవే నమః
ఓం ప్రమృశ్యాయ నమః
ఓం దూతాయ నమః
ఓం ప్రహితాయ నమః
ఓం నిషంగిణే నమః
ఓం ఇషుధిమతే నమః
ఓం తీక్ష్ణేషవే నమః
ఓం ఆయుధినే నమః
ఓం స్వాయుధాయ నమః



ఓం సుధన్వనే నమః
ఓం స్రుత్యాయ నమః
ఓం పథ్యాయ నమః
ఓం కాట్యాయ నమః
ఓం నీప్యాయ నమః
ఓం సూద్యాయ నమః
ఓం సరస్యాయ నమః
ఓం నాద్యాయ నమః
ఓం వైశంతాయ నమః
ఓం కూప్యాయ నమః
ఓం అవట్యాయ నమః
ఓం వర్ష్యాయ నమః
ఓం అవర్ష్యాయ నమః
ఓం మేఘ్యాయ నమః
ఓం విద్యుత్యాయ నమః
ఓం ఈధ్రియాయ నమః
ఓం ఆతప్యాయ నమః
ఓం వాత్యాయ నమః
ఓం రేష్మియాయ నమః
ఓం వాస్తవ్యాయ నమః
ఓం వాస్తుపాయ నమః
ఓం సోమాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం తామ్రాయ నమః
ఓం అరుణాయ నమః
ఓం శంగాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం భీమాయ నమః
ఓం ఆగ్రేవధాయ నమః
ఓం దూరేవధాయ నమః
ఓం హంత్రే నమః
ఓం హనీయసే నమః
ఓం వృక్షేభ్యో నమః
ఓం హరికేశేభ్యో నమః
ఓం తారాయ నమః

ఓం శంభవే నమః
ఓం సుయోభవే నమః
ఓం శంకరాయ నమః
ఓం మయస్కరాయ నమః
ఓం శివాయ నమః
ఓం శివతరాయ నమః
ఓం తీర్థ్యాయ నమః
ఓం కూల్యాయ నమః
ఓం పార్యాయ నమః
ఓం అవార్యాయ నమః
ఓం ప్రతరణాయ నమః
ఓం ఉత్తరణాయ నమః
ఓం ఆతార్యాయ నమః
ఓం ఆలాద్యాయ నమః
ఓం శష్ప్యాయ నమః
ఓం ఫేన్యాయ నమః
ఓం సికత్యాయ నమః
ఓం ప్రవాహ్యాయ నమః
ఓం ఇరిణ్యాయ నమః
ఓం ప్రపథ్యాయ నమః
ఓం కింశిలాయ నమః
ఓం క్షయణాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం పులస్తయే నమః
ఓం గోష్ఠ్యా నమః
ఓం గృహ్యాయ నమః
ఓం తల్ప్యాయ నమః
ఓం గేహ్యాయ నమః
ఓం కాట్యాయ నమః
ఓం గహ్వరేష్ఠాయ నమః
ఓం ప్రదయ్యాయ నమః
ఓం నివేష్ప్యాయ నమః
ఓం పాంసవ్యాయ నమః
ఓం రజస్యాయ నమః
ఓం శుష్క్యాయ నమః
ఓం హరిత్యాయ నమః

ఓం లోప్యాయ నమః
ఓం ఉలప్యాయ నమః
ఓం ఊర్వ్యాయ నమః
ఓం సూర్మ్యాయ నమః
ఓం పర్ణ్యాయ నమః
ఓం పర్ణశద్యాయ నమః
ఓం అసగురమాణాయ నమః
ఓం అభిఘ్నతే నమః
ఓం అఖ్ఖిదతే నమః
ఓం ప్రఖ్ఖిదతే నమః
ఓం కిరికేభ్యో నమః
ఓం దేవానాగ్ం నమః
ఓం హృదయేభ్యే నమః
ఓం విక్షీణకేభ్యోయ నమః
ఓం ఆమీవత్కేభ్యో నమః
ఓం రుద్రాయ నమః
ఓం తవసే నమః
ఓం కపర్దినే నమః
ఓం ద్విపదే నమః
ఓం చతుష్పదే నమః
ఓం గోఘ్నే నమః
ఓం పూరుషఘ్నే నమః
ఓం క్షయద్వీరాయ నమః
ఓం భగవతే నమః
ఓం పృథివ్యాం రుద్రేభ్యో నమః
ఓం అంతరిక్షే రుద్రేభ్యో నమః
ఓం దివి రుద్రేభ్యో నమః
ఓం అన్నేషుభ్యో నమః
ఓం వాతేషుభ్యో నమః
ఓం సర్వేషుభ్యో నమః
ఓం దశప్రాచీభ్యో నమః
ఓం దశదక్షిణాభ్యో నమః
ఓం దశప్రతీచీభ్యో నమః
ఓం దశోదీచీభ్యో నమః
ఓం దశోర్ధ్వాభ్యో నమః



Dr Edupuganti Padmaja Rani

**తమ అవసరానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వివిధ సందర్భాలలో పఠించవలసిన అతిముఖ్యమైన శ్లోకాలు**

**ఆపదలు తగ్గడానికి** (ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

గౌరీవల్లభకామారే కాలకూట విషాదన । మాముద్ధరాపదాంభోధేః త్రిపురఘ్నాంతకాంతక ॥

**సత్కార్య సిద్ధికి** (ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

ఆంజనేయ మహాబాహో హరిరాజ హరిప్రియ । త్వంమాంనిరీక్ష్య శీఘ్రంమే సత్కార్యం సఫలంకురు ॥

**సర్వకార్యసిద్ధికి** (ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

నమఃసర్వనివాసాయ సర్వశక్తియుతాయచ। మమాభీష్టంకురుష్వాశు శరణాగతవత్సర ॥

**నిద్ర లేచిన తరువాత** (ఈక్రింది మంత్రం 21 సార్లు జపించవలెను)

కాశ్యాం దక్షిణా దిగ్భాగే కుక్కుటో నామ వై ద్విజ । తస్య స్మరణ మాత్రేణ దుస్స్వప్న శ్శుభదో భవేత్ ॥

**శత్రువులపై విజయం** (ఈక్రింది మంత్రం 21 సార్లు జపించవలెను)

మర్కటేశ మహోత్సాహ సర్వశోక వినాశన। శత్రూన్ సంహర మాంరక్ష శ్రియందాపయమేప్రభో॥

**కార్యసిద్ధి, అధికారుల ఆదరణ, ఉద్యోగప్రాప్తి** (ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

శ్రీ రాజమాతంగ్యై నమః

**గృహప్రాప్తి - వాస్తు దోష నివారణ** (ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

చింతామణి గృహాంతస్థా శ్రీమన్నగరనాయికా ॥

**భూప్రాప్తికి** (ఈక్రింది మంత్రం 1 గంటసేపు జపించవలెను)

శ్రీ వరాహాయధరణ్యుద్ధారణాయ నమ ॥

**గృహకలహ నివారణ - గృహసౌఖ్యం** (ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

సదా శాంతాసదాశుద్ధా గృహచ్ఛిద్ర నివారిణీ । సత్సంతానప్రదారామా గ్రహోపద్రవనాశినీ ॥

**పురుషులకు వివాహసిద్ధి** (ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

విశ్వావసో గంధర్వరాజ కన్యాం సాలంకృతాం। మమాభీప్సితాం ప్రయచ్ఛ ప్రయచ్ఛ నమః ॥

**స్త్రీలకు వైవాహిక జీవన సౌఖ్యం** (రోజుకు 2000 చొప్పున 40 రోజులు జపించవలెను)

హరిస్త్వామారాధ్య ప్రణతజన సౌభాగ్య జననీం । పురానారీభూత్వా పురరిపు మపిక్షోభమనయత్ ॥
స్మరోపిత్వాం నత్వా రతినయనలేహ్యేనవపుషా । మునీనామప్యంతః ప్రభవతిహి మోహాయ మహతాం॥

**సత్సంతానప్రాప్తి** (ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే। దేహిమే తనయం కృష్ణ త్వామహం శరణం గతః ।
నమోదేవ్యై మహాదేవ్యై దుర్గాయై సతతం నమః పుత్రసౌఖ్యం దేహిదేహి గర్భరక్షాం కురుష్వనః ॥

పుణ్యం పెరగడానికి, కార్యంలో విజయానికి పోటీ పరీక్షల్లో విజయానికి, కోర్టు వ్యవహారాల్లో విజయానికి

**శ్రీరామ జయరామ జయజయ రామరామ** 3 గంటలు

పోయిన వస్తువులు దొరకడానికి, ఇంటినుండి వెళ్ళినవారు తిరిగి రావడానికి, అమ్మాయికి మంచి వరుడు లబించడానికి, అబ్బాయికి మంచి వధువు లబించడానికి, శ్రమ, కాలం, ధనం, వ్యర్థం కాకుండా ఉండడానికి, అవసరానికి డబ్బు సమకూరడానికి రావలసిన డబ్బు రావడానికి -

**సుమంతో సుమంతో శ్రీ కార్యవీర్యార్జునాయ నమః** 3 గంటలు



## నక్షత్రములు వాటికి సంబంధించిన పేర్లు

| నెం. | నక్షత్ర పాదములు, రాశులు | మొదటి అక్షరం | | | | గణము |
|---|---|---|---|---|---|---|
| 1. | అశ్వని 4 పాదములు మేషము | చూ | చే | చో | లా | దేవ |
| 2. | భరణి 4 పాదములు మేషము | లీ | లూ | ల | లో | మనుష్య |
| 3. | కృత్తిక 1వ పాదం మేషం, 2,3,4 వృషభం | అ | ఈ | ఊ | ఏ | రాక్షస |
| 4. | రోహిణి 4 పాదములు, వృషభం | ఓ | వా | వీ | వూ | మనుష్య |
| 5. | మృగశిర, 1,2 వృషభం 3,4 మిథునం | వే | వో | కా | కి | దేవ |
| 6. | ఆరుద్ర 4 పాదములు మిథునం | కూ | కం | జ్ఞ | ఛా | మనుష్య |
| 7. | పునర్వసు 1,2,3 మిథునం 4 కర్కాటకం | కే | కో | హా | హీ | దేవ |
| 8. | పుష్యమి 4 పాదములు కర్కాటకం | హు | హే | హో | డా | దేవ |
| 9. | ఆశ్లేష 4 పాదములు కర్కాటకం | డీ | డూ | డే | డో | రాక్షస |
| 10. | మఖ 4 పాదములు సింహం | మా | మి | మూ | మే | రాక్షస |
| 11. | పుబ్బ 4 పాదములు సింహం | మో | టా | టీ | టు | మనుష్య |
| 12. | ఉత్తర 1వ పాదం సింహం 2,3,4 కన్య | టే | టో | పా | పీ | మనుష్య |
| 13. | హస్త 4 పాదములు, కన్య | పూ | షం | ణ | ఠ | దేవ |
| 14. | చిత్త 1,2 పాదములు కన్య 3,4 తుల | పే | పో | రా | రి | రాక్షస |
| 15. | స్వాతి 4 పాదములు తుల | రూ | రె | రో | త | దేవ |
| 16. | విశాఖ 1,2,3 పాదములు తుల4 వృశ్చికం | తీ | తూ | తే | తో | రాక్షస |
| 17. | అనూరాధ 4 పాదములు వృశ్చికం | నా | నీ | నూ | నె | దేవ |
| 18. | జ్యేష్ఠ 4 పాదములు వృశ్చికం | నో | యా | యీ | యూ | రాక్షస |
| 19. | మూల 4 పాదములు ధనుస్సు | యే | యో | భా | భీ | రాక్షస |
| 20. | పూర్వాషాఢ 4 పాదములు ధనుస్సు | భూ | ధా | ఫా | ఢా | మనుష్య |
| 21. | ఉత్తరాషాఢ 1వ పాదము ధనుస్సు 2,3,4 మకరం | బే | బో | జా | జి | మనుష్య |
| 22. | శ్రవణం 4 పాదములు మకరం | జూ | జే | జో | ఖా | దేవ |
| 23. | ధనిష్ఠ 1,2 మకరం 3, 4 కుంభం | గా | గీ | గూ | గే | రాక్షస |
| 24. | శతభిషం 4 పాదములు, కుంభం | గో | సా | సీ | సు | రాక్షస |
| 25. | పూర్వాభాద్ర 1,2,3, కుంభం 4 మీనం | సే | సో | దా | ది | మనుష్య |
| 26. | ఉత్తరాభాద్ర 4 పాదములు మీనం | దు | శ్యం | ఝా | థా | మనుష్య |
| 27. | రేవతి 4 పాదములు మీనం | దే | దో | చా | చి | దేవ |



Dr. Edupuganti Padmaja Rani



# మేషరాశి ఫలితములు

**అశ్వని 1,2,3,4 పాదములు**

**భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1 పాదము**

**మీ పేరులో మొదటి అక్షరము చూ,చే,చో,లా,లీ,లూ,లే,లో,ఆ**

**అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| **ఆదాయం 02 - వ్యయం 08** | **రాజపూజ్యం 01 - అవమానం 07** |

ఈ రాశివారికి గురువు ఉగాది నుండి మే 17 వరకు జన్మరాశియందు తదుపరి సంవత్సరమంతయు ద్వితీయ స్థానమందు సంచరించును. కావున ఈ రాశి వార్కి మే 17 వరకు ఖర్చులు అధికంగా ఉండును. దేశ సంచారము చేయుట లేదా పుణ్యక్షేత్రములు సందర్శించుట, వృత్తిలో ఇబ్బందులు, ధన నష్టము సంభవించును. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగును. మే 17 నుండి ఈ సంవత్సరం అంతయు గురువు జన్మరాశి నుండి ద్వితీయ స్థానములో సంచారము వలన గృహంలో శుభకార్యములు జరుగును. ధన సంపాదన పెరుగును. కుటుంబ సౌఖ్యం పెరుగును. వృత్తిలో గౌరవం పెరిగి మీ మాటకు విలువ పెరుగును. దూరం అయిన బంధువులు తిరిగి కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. ధర్మకార్యముల యందు పాల్గొని శక్తికి మించి ఇతరులకు సహాయ పడతారు. విదేశంలో ఉన్న బంధువులు కలుసు కుంటారు. శని ఈ రాశివార్కి మే 15 వరకు సప్తమ స్థానమందు తదుపరి ఆగష్టు 4 వరకు షష్ట స్థానమందు తదుపరి సంవత్సరమంతయు సప్తమ రాశియందు సంచరించును. ఈ ప్రభావము వలన ఋణ సమస్యలు, శత్రువుల వలన ఇబ్బందులు కలుగును. వివాహ ప్రయత్నములు ఫలించును. స్థిరాస్థులు సమకూర్చుకొందురు. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. అనారోగ్య సమస్యల వలన వైద్యులను సంప్రదించవలసి వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అగును. భార్యకు అనారోగ్యం కలుగును. అన్య స్త్రీలతో పరిచయం కలుగుతుంది. సంవత్సరాది నుండి 23.12.2012 వరకు రాహువు అష్టమ స్థానమందు, కేతువు ద్వితీయ స్థానమందు సంచరించును. తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు సప్తమ స్థానమందు, కేతువు జన్మరాశియందు



సంచరించును. ఈ కారణము వలన వాహన ప్రమా దములు, శత్రువులు దాడిచేయుట, చెడు ఆలోచనలు, వ్యసనములపై ఆసక్తి, ధన నష్టము, కుటుంబ కలహా ములు, అనారోగ్యం వంటివి జరుగును.

**ఏప్రిల్ :** ఋణములు చెల్లిస్తారు. ఇంట్లో ఒకరికి అనారోగ్యము కలుగుట వలన వైద్యశాలను సందర్శిస్తారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. స్త్రీల వలన సమస్యలు, అవమానములు కలుగును. సంతానంలో ఒకరికి అభివృద్ధి వస్తుంది. అన్య స్త్రీలతో పరిచయం కలుగుతుంది. వ్యాపార భాగస్తులతో విభేదములు వస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు హోదా పెరుగుతుంది. పిల్లల ఉన్నత విద్య కొరకు చేయు ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. సంతానంలో ఒకరు ఉన్నతవిద్య కొరకు దూర ప్రాంతం వెళ్ళే అవకాశం ఉన్నది.

**మే :** ప్రభుత్వ ఉద్యోగులకు హోదా, గౌరవం పెరుగు తాయి. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్న వ్యక్తులతో పరిచయం కలుగుతుంది. సంతానమునకు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యమైన బంధువులతో విరోధం ఏర్పడుతుంది. వేళను అతిక్రమించి భోజనం, శిరోవేదన, అనవసర ఆందోళనకు గురి అగుదురు. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. స్త్రీలకు గర్భసంబంధ వ్యాధుల వలన ఇబ్బందులు వస్తాయి. దైవభక్తి పెరుగుతుంది.

**జూన్ :** వృత్తి యందు మార్పు వస్తుంది. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. బంధువులను కలుసు కుంటారు. ఆడంబరమైన ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. శుభ కార్యముల వంటి వేడుకలు గృహంలో జరుగు తాయి. ఇతరుల ఈర్ష్య, అసూయలకు గురి అవుతారు. శత్రువులపై విజయం సాధిస్తారు. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. స్థిరాస్థుల విషయంలో తండ్రి తరఫు బంధువులతో తగవులు వస్తాయి. చెడ్డవారితో స్నేహం చేస్తారు. కొన్ని ప్రయత్నాలు మధ్యలో ఆగిపోవును.

**జూలై :** శరీర ఆరోగ్యము బాగుపడుతుంది. మనస్సు సంతోషంగా ఉంటుంది. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. గతంలో ఆగి పోయిన పనులు తిరిగి పునః ప్రారంభిస్తారు. దూర స్నేహితులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగును. శత్రువులపై విజయం సాధిస్తారు. ధన సంపాదన పెరుగుతుంది. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. సేవకులు నమ్మకంగా పనిచేస్తారు. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.



Dr Edupuganti Padmaja Rani

**ఆగష్టు :** భార్యాభర్తల మధ్య విభేదములు, భాగస్తులతో చేసుకున్న ఒప్పందములు రద్దు అగును. గురు సమానులైన వ్యక్తుల సహాయం లభిస్తుంది. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. తల్లి ఆరోగ్యం క్షీణిస్తుంది. మానసిక అశాంతి కలుగును. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి. స్థిరాస్థుల అభివృద్ధికి కృషి చేస్తారు. రహస్య ఒప్పందాలు చేసుకుంటారు. పోటీ దారులపై విజయం సాధిస్తారు. మాతృ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. ప్రేమికులమధ్య ఎడబాటు వస్తుంది. తలచిన పనులకు ఆటంకములు ఏర్పడును.

**సెప్టెంబర్ :** స్నేహితుల వలన మోసము, సంతానము వలన ఆందోళన, నిరాశకు గురి అగుదురు. పుణ్య కార్యములయందు పాల్గొంటారు. ఆర్థిక సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ఉపాధ్యాయులకు, న్యాయ వాదులకు గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుంది. స్నేహి తులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. విష జంతువుల వలన భయం. ఒక రహస్య సమాచారం తెలుస్తుంది. అక్రమ సంపాదన వస్తుంది. మీకు సంబంధంలేని సమస్యలలో తలదూర్చి చిక్కులు తెచ్చుకుంటారు. ఆర్థిక సంస్థల నుండి ఋణం లభిస్తుంది.

**అక్టోబర్ :** నూతన వ్యాపార ప్రారంభమునకు ప్రణా ళికలు సిద్ధం చేసుకుంటారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. చర్మ సంబంధ వ్యాధులు కలుగును. ప్రయత్న కార్యములయందు విజయం. శత్రు నాశనం. చేయు పనులయందు అభివృద్ధి, ధన ధాన్య అభివృద్ధి, నూతన వస్త్ర ప్రాప్తి. బంధువుల నుండి సహకారం లభించును. ఆకస్మిక ప్రమాదములు కలిగే అవకాశం ఉన్నది కావున సాహస, ప్రమాదకరమైన వృత్తులలో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలి. ఆదాయం పెరుగుతుంది. శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**నవంబర్ :** పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు. గృహంలో నోములు, వ్రతములు వంటివి జరిపిస్తారు. పండితు లను సత్కరిస్తారు. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. వృత్తి వ్యాపారములలో ప్రభుత్వ అధికారులవలన ఇబ్బందులు వస్తాయి. మీ సంతానంలో ఒకరికి ఉద్యోగం లభిస్తుంది. స్నేహితులతో విరోధములు వస్తాయి. మీ వద్ద నమ్మకంగా ఉండి మీ రహస్యాలు చేరే అవకాశం ఉన్నది. అపరిచితులను నమ్మి మోసపోయే అవకాశం ఉన్నది.



**డిశంబర్ :** అధికారుల వలన భయము, చెడు వార్తలు వినుట, అనారోగ్యము, కలహములు, శత్రువులతో వివాదములు జరుగును. తండ్రి ఆరోగ్యం గురించి జాగ్రత్త పడాలి. భూమికి సంబంధించిన వివాదములు, ఇతరులకు ఇచ్చిన హామీ వలన నష్ట పోవుదురు. మీ సంతానంలో ఒకరు చెడ్డవ్యక్తులతో స్నేహం చేస్తున్నారనే వార్త మీకు ఆందోళన కలిగిస్తుంది. అక్రమ ధనం సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖ దాడులు వంటివి ఎదుర్కొనవలసి వస్తుంది. పేరు ప్రతిష్ఠలకు భంగం కలుగుతుంది.

**జనవరి :** సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నత స్థితి వస్తుంది. విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు భూముల విలువ పెరిగి అధిక లాభాలు సంపాదిస్తారు. తక్కువ స్థాయి స్త్రీలతో ఉన్న పరిచయం వలన అల్లరిపాలు అగుదురు. మీ సంతానంలో ఒకరికి విదేశ అవకాశం వస్తుంది. అవివాహితులకు వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. తండ్రి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. పండితులను సత్కరిస్తారు.

**ఫిబ్రవరి :** భార్యతో విభేదులు, ఆలస్యంగా భోజనం చేయుట, నిశ్చయమైన వివాహములు వాయిదా పడును. నరములకు సంబంధించిన వ్యాధులు కలుగును. వృత్తిలో అభివృద్ధి, గౌరవం పెరుగును. హోదాలో ఉన్న స్త్రీలు వృత్తిలో సహకరిస్తారు. ఆకస్మిక ధనలాబం కలుగుతుంది. స్థిరాస్థులు సంపాదిస్తారు. కుటుంబ సౌఖ్యం, మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపార భాగస్తులు మీ నుండి విడిపోవుదురు. ప్రభుత్వ అధికారుల సహకారం లభిస్తుంది. సిరాస్థి వ్యాపార సంపాదన పెరుగును.

**మార్చి :** భార్య మూలంగా ధనలాభం. ఋణములు వసూలు అగును. కులాంతర వివాహం గాని, అన్య స్త్రీలతో పరిచయం గాని కలుగును. పిల్లల నుండి సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. చిరకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవు తాయి. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్‌ల ద్వారా రావలసిన ధనం చేతికి అందుతుంది. మీ వ్యాపార అభివృద్ధికి దగ్గర బంధువులు ఆర్థిక సహాయం చేస్తారు. రాజకీయ నాయకులు సహకరిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి.



Dr Edupuganti Padmaja Rani



# వృషభరాశి ఫలితములు

**కృత్తిక 2,3,4 పాదములు రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము ఈ,ఉ,ఏ,ఓ,వా,వీ,వూ,వె,వో**

**అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 11 - వ్యయం 14 | రాజపూజ్యం 04 - అవమానం 07 |

ఈ రాశివారికి గురువు ఉగాది నుండి మే 17 వరకు వ్యయ స్థానమందు తదుపరి సంవత్సర మంతయు జన్మరాశియందు ఉండును. స్థిరాస్థులు వారసత్వంగా రావలసిన ఆస్థులకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉంటాయి. పిల్లల విద్య కొరకు, పుణ్యకార్యముల కొరకు ధనం ఖర్చు అగును. మే 17 నుండి ఈ సంవత్సరం అంతయు గురువు జన్మరాశి సంచారము వలన స్థానభ్రంశము, పుణ్యక్షేత్రములు సందర్శించుట, సంతానం కోరుకొను దంపతులకు సంతానయోగం కలుగును. అనారోగ్య సమస్యల నుండి విముక్తి, విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేయు విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. శని ఈ రాశి వారికి మే 15 వరకు షష్టమ స్థానమందు తదుపరి ఆగష్టు 4 వరకు పంచమ స్థానమందు తదుపరి సంవత్సరాం తము వరకు షష్టమ స్థానమందు సంచారము చేయును. కావున ఈ రాశివారికి మే 15 వరకు శత్రువులపై విజయం, వృత్తిలో అభివృద్ధి, ఋణ సమస్యలనుండి, కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. స్పెక్యులేషన్ చేయువారికి కలసి వస్తుంది. స్థిరాస్థుల విలువ పెరిగి వాటిపై ఆదాయం పెరుగుతుంది. వృత్తియందు సహ ఉద్యోగులు, వ్యాపారస్తులకు సేవకులు సహకరిస్తారు. వ్యాపార అభివృద్ధికి మంచి అవకాశములు వస్తాయి. ఉగాది నుండి 23.12.2012 వరకు కేతువు జన్మ రాశియందు రాహువు సప్తమ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు కేతువు వ్యయ స్థానమందు రాహువు షష్టమ స్థానమందు సంచరించును. ఈ కారణంగా సంసార జీవితంలో చిక్కులు, అకాల నిద్ర, భోజనం, జూదంలో ధన నష్టము, దుష్ట స్త్రీల వలన సమస్యలు, మానసిక అశాంతి వంటి సమస్యలు ఎదుర్కొనవలసి



వస్తుంది. కావున ఈ రాశివారు ఈ సంవత్సరంలో విఘ్నేశ్వరుని, కనకదుర్గ అమ్మవారిని పూజించినచో రాహు కేతువులు ఇచ్చు సమస్యల నుండి విముక్తి పొందవచ్చును.

**ఏప్రిల్ :** అనవరస ఖర్చులకు ధనం ఎక్కువగా ఖర్చు అగును. పిల్లలు, కుటుంబసభ్యులు ఆర్థికంగా సహక రిస్తారు. స్త్రీల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్న వ్యక్తులతో పరిచయం అవుతుంది. రహస్యంగా ఇష్టమైన వారిని కలుసుకునే ప్రయత్నం చేస్తారు. నూతన పదవులు ప్రాప్తిస్తాయి. ప్రభుత్వ అధికారులు సహకరిస్తారు. స్థిరాస్థులపై ఉన్న సమస్యలు పరిష్కారం అగును. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. భార్య పేరుతో స్థిరాస్థులు కొనే ప్రయత్నం చేస్తారు. భార్యతో ఎడబాటు వలన మనో విచారమునకు గురి అవుతారు. గృహంలో మనశ్శాంతి లేకపోవుట వలన ఇతరుల గృహంలో విడిది చేస్తారు.

**మే :** గృహంలో ఒకరి అనారోగ్యం ఆందోళన కలిగి స్తుంది. తల్లితో విరోధము ఏర్పడును. గృహము లేదా వాహనమునకు మరమ్మత్తులు చేయిస్తారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. మీ కుటుంబంలో ఒకరికి దూరప్రాంతంలో మంచి ఉద్యోగ అవకాశం వస్తుంది. వ్యాపార భాగస్తులతో విడిపోయే ప్రయత్నం చేస్తారు. స్పెక్యులేషన్ కలసి వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగస్తులకు స్థానభ్రంశము. ప్రయత్న కార్యములు ఫలిస్తాయి. శరీర సౌందర్యం కొరకు బ్యూటీపార్లర్‌లను ఆశ్రయిస్తారు. విలువైన వస్త్రములు, నగలు వంటివి సమకూర్చుకుంటారు. నూతన స్త్రీలతో పరిచయంతో ఉత్సాహంగా ఉంటారు.

**జూన్ :** సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్వయంకృషితో సొంత తెలివితేటలు ఉపయోగించి ధనం సంపాదిస్తారు. సినిమా, టి.వి. రంగంలో వారికి మంచి అవకాశములు. గుర్తింపు వస్తుంది. అలంకరణపై ఆసక్తి కలుగుతుంది. నూతన వాహనం ఏర్పడుతుంది. సంతానంలో ఒకరికి అనారోగ్యం కలుగుటవలన ఆందోళనకు గురి అవుతారు. రహస్యంగా ప్రియమైన వారిని కలుసుకుంటారు. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. వివాహం కాని స్త్రీలకు వివాహ సంబంధాలు కుదురు తాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యం సాధిస్తారు. బంధువులతో విరోధములు వస్తాయి. స్నేహితులు, బంధువులతో గృహంలో పండుగ వాతావరణం ఏర్పడుతుంది.



Dr Edulaganti Padmaja Rani

**జూలై :** స్థిరాస్థులపై ఆదాయం పెరుగుతుంది. జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగం లభిస్తుంది. పిల్లల ప్రవర్తన వలన కొంత ఆందోళనకు గురి అవుతారు. చెడ్డవారితో స్నేహం ఏర్పడుతుంది. వ్యాపారంలో కొద్దిపాటి నష్టం వస్తుంది. ఇష్టమైన వారితో ఎడబాటు వస్తుంది. ప్రారంభించిన పనులు తొందరగా పూర్తి కాకపోవుటవలన ఆందోళనకు గురి అవుతారు. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్న స్త్రీలతో పరిచయం అవుతుంది. దైవభక్తి పెరుగుతుంది. గృహ అలంకరణ కొరకు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. స్పెక్యులేషన్ వ్యాపారస్తులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. వ్యాపార భాగస్తులు మీ నుండి విడిపోయే ప్రయత్నం చేస్తారు. చర్మసంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి.

**ఆగష్టు :** దైవచింతన పెరుగుతుంది. దగ్గరి బంధువు లతో విరోధం. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంగీత విద్వాంసులకు, పాటలు పాడేవారికి మంచి అవ కాశములు వస్తాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేయు వారికి వేతనములు పెరిగి గుర్తింపు వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ప్రభుత్వ అధికారులనుండి ప్రోత్సాహం లభిస్తుంది. మిత్రులతో కలసి నూతన వ్యాపారములు చేయుటకు పథకాలు సిద్ధం చేసుకుంటారు. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. అజీర్ణ, చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి. పిల్లల ప్రవర్తనలో మార్పు ఆందోళన కలిగిస్తుంది. మీ వ్యాపార భాగస్తులు మీ శత్రువులతో కలసి మిమ్మల్ని నష్టపరిచే ప్రయత్నం చేస్తారు. స్పెక్యులేషన్ వ్యాపారులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి, లేనిచో పెద్ద మొత్తంలో ధన నష్టం జరుగవచ్చు.

**సెప్టెంబర్ :** శత్రువులపై విజయం సాధిస్తారు. కోర్టు, ఋణ సమస్యలు పరిష్కారం అవుతాయి. కుటుంబ సభ్యులతో ఎడబాటు వస్తుంది. భార్యాభర్తల మధ్య మనఃస్పర్థలు పెరిగి ఎడబాడు వస్తుంది. మీతో కలసి పనిచేసే ఒక స్త్రీ మీకు అన్నివిధాలా సహకరిస్తుంది. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారం అగును. పెద్ద మొత్తంలో చేయు ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకుంటారు. స్త్రీలతో కలసి ప్రయాణం చేస్తారు.



**అక్టోబర్ :** సొంత తెలివితో ధనం సంపాదిస్తారు. స్పెక్యులేషన్ కలసి వస్తుంది. భార్యతో విభేదములు. వృత్తియందు అభివృద్ధి అదికాశయు. పోటీదారులపై విజయం సాధిస్తారు. విద్యార్థులు జ్ఞాపకశక్తి పెరిగి విద్యలో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. మాతృ వర్గీయుల నుండి సహకారం లభిస్తుంది. నమ్మిన వారు మోసం చేయుటవలన ఆర్థికంగా నష్టపోతారు. గ్రామము వదలి వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. గర్భ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. బంధువులతో విభేదములు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశ ములు వస్తాయి. విద్యార్థులకు ఉన్నతవిద్య కొరకు ప్రభుత్వ ఋణం లభిస్తుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి.

**నవంబర్ :** శత్రువులపై విజయం సాధిస్తారు. ప్రయత్నించిన కార్యక్రమములు విజయవంతమగును. అనారోగ్య సమస్యలనుండి విముక్తి లభిస్తుంది. ధన ధాన్య వస్త్ర లాభము. దగ్గర బంధువులతో కలసి విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. పుణ్య క్షేత్రములను సందర్శిస్తారు. ప్రేమికుల మధ్య విభేదాలు వస్తాయి. నిశ్చయమైన వివాహములు వాయిదా పడతాయి. స్త్రీలను గర్భసంబంధ వ్యాధులు పీడిస్తాయి. ప్రభుత్వ అధికారులతో, భార్యతో విభేదములు. చెడ్డ వారితో సహవాసం. వ్యసనములపై ఆసక్తి ఏర్పడును.

**డిశంబర్ :** మాతృవర్గం వారితో విరోధం. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశములు. స్థిరాస్థుల అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. స్త్రీలతో విరోధం. సంతానం యొక్క భవిష్యత్తు కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు. సంగీత, నాటక కళారంగంలోని వారికి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. ప్రయత్న కార్యములు ఆలస్యంగా నైనా పూర్తి అగును. శుభకార్య ప్రయత్నాలలో కొన్ని సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. భార్యతో విభే దములు . మీ యొక్క సొంత విషయాలు బయటకు చెప్పుటవలన కొన్ని సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.

**జనవరి :** అనవసర పట్టుదల వలన సమస్యలు వస్తాయి. నూతన ఆదాయం కొరకు మార్గాలు అన్వేషిస్తారు. పెద్దవారి నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఆకస్మిక ఆదాయం లభిస్తుంది. విద్యార్థులు ఆశించిన విజయాన్ని పొందుతారు. భార్య లేదా భర్తకు దూర ప్రాంతంలో మంచి వేతనంతో ఉద్యోగ అవకాశములు వస్తాయి. మాతృవర్గం వారితో విభేదములు వస్తాయి. వృత్తి వ్యాపారములలో శ్రమ పెరిగినప్పటికీ తగిన



Dr Edupuganti Padmaja Rani

ప్రతిఫలం పొందుతారు. ఈ రాశివారు ఈ నెల దుర్గామాతను పూజించుట వలన శుభ ఫలితములు పొందగలరు. వివాదములకు, చెడ్డవ్యక్తులకు దూరంగా ఉండండి.

**ఫిబ్రవరి :** వృత్తి వ్యాపారములయందు పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ వారిపై విజయం సాధిస్తారు. మీ కుటుంబంలో ఒకరికి సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం వస్తుంది. లేదా వారి ఆదాయం పెరుగుతుంది. తండ్రి ద్వారా ఆర్థిక సహాయం లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. స్థిరాస్థులు విలువ పెరుగుతుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కోర్టు గొడవల్లో ఇరుక్కునే అవకాశం ఉన్నది. మీకు సంబంధం లేని వ్యక్తులు మీ పై నిందలు వేయడానికి ప్రయత్నం చేస్తారు. మీకున్న స్థిరాస్థులపై ఇతరుల కన్ను పడుతుంది. ఉద్యోగస్తులు వృత్తిలో ఎక్కువ శ్రమ పడినప్పటికీ తగిన గుర్తింపు పొందలేరు.

**మార్చి :** భాగస్వాములతో ఉన్న సమస్యలు చర్చల ద్వారా పరిష్కారం అగును. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి అన్నివిధాలుగా కలసి వస్తుంది. స్త్రీలకు ఉన్నత ఉద్యోగ అవకాశములు వస్తాయి. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మీ తెలివితేటలతో రూపొందించిన క్రొత్త ప్రాజెక్టులకు బ్యాంకుల నుండి ఋణం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యో గులకు స్థానచలనం కలుగుతుంది. స్త్రీ ఉద్యోగులు సహకరిస్తారు. అజీర్ణ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. విదేశ ప్రయత్నాలు కలసి వస్తాయి. నమ్మినవారి చేతిలో మోసపోయే అవకాశం ఉన్నది. ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి.

---

**ప్రయాణ సమయంలో**

యః శిరోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా తయోః సంస్మరణాదేవ సర్వతో జయమంగళం 21 సార్లు
లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః యేషాం హృదిస్థోభగవాన్ మంగళాయతనం హరిః 21 సార్లు
గచ్ఛ గౌతమి శీఘ్రంమే ప్రయాణం సఫలం కురు ఆసనం శయనం యానం భోజనం తత్ర కల్పయ॥ 21 సార్లు

**ఔషధ స్వీకరణ సమయంలో**

శరీరే జర్ఝరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరే ఔషధం జాహ్నవీతోయం వైద్యోనారాయణో హరిః।
ధన్వంతరిం గరుత్మంతం ఫణిరాజం చ కౌస్తుభం అచ్యుతం చామృతం చంద్రం స్మరేదౌషధకరణి ॥ 21 సారు

**భోజనానికి ముందు**

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి కృపాకరి।
అన్నం బ్రహ్మారసోవిష్ణుః భోక్తాదేవో మహేశ్వరః ఇతి స్మరన్ ప్రభుంజానః దృష్టిదోషైః నలిప్యతే ॥





# మిధునరాశి ఫలితములు

**మృగశిర 3,4 పాదములు ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్ఛా, కే, కో, హా అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 14 – వ్యయం 11 | రాజపూజ్యం 07 – అవమానం 07 |

వార్తాపత్రికా విలేఖరులకు, సంపాదకులకు, మీడియా రంగంలోని వారికి, పోస్టల్ శాఖ, కమీషన్ ఏజంట్లు, మధ్యవర్తులుగా వ్యవహరించేవారు, ఐ.టి. రంగంలోనివారు, కంప్యూటర్ రంగంలోని వారికి అన్ని విధములుగా కలసి వస్తుంది. నూతన పరిశ్రమలు, వ్యాపారములు స్థాపించగలుగుతారు. ఈ రాశి వారికి గురువు మే 17 నుండి లాభ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు వ్యయ స్థానమందు సంచ రించును. ఈ కారణంగా మే 17 వరకు ప్రయత్నంచిన పనులు పూర్తి అగును. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. భార్య సహకారం పెరుగుతుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. జీవిత భాగస్వామికి ఉద్యోగం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భార్యకు అనారోగ్యం, ఉద్యోగంలో ఊహించని మార్పులు వచ్చే అవకాశం ఉన్నది. శని ఈ రాశి వారికి మే 15 వరకు పంచమ స్థానమందు తదుపరి ఆగష్టు 4 వరకు చతుర్థ స్థానమందు తిరిగి సంవత్సరం చివరి వరకు పంచమ స్థానమందు సంచారము చేయుట వలన స్థిరాస్థులు అభివృద్ధి చేసుకుంటారు. విద్యార్థులకు విదేశంలో ఉన్నతవిద్య చదువుట కొరకు అవకాశములు వస్తాయి. నిరుద్యోగులకు దూర ప్రాంతంలో ఉద్యోగ అవకాశములు వస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో బరువు బాధ్యతలు పెరుగుతాయి. విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉగాది నుండి 23.12.2012 వరకు రాహువు షష్టమ స్థానమందు కేతువు వ్యయ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు పంచమ స్థానమందు కేతువు లాభ స్థాన మందు సంచారము చేయు కారణమున శత్రువులపై విజయం. ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదములు. ఇతర మతస్తులతో పరిచయాలు, చెడు ఆలోచనలు మనసును కలవరపరుస్తాయి. ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. దూరప్రాంతములయందున్న మిత్రుల నుండి సహకారం లభిస్తుంది.



Dr. Eduppuganti Padmaja Rani

సులభ మార్గము ద్వారా ధనం సంపాదన. విలువైన దుస్తులు ధరిస్తారు.

**ఏప్రిల్ :** నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. వ్యక్తిగత ప్రతిష్ఠ పెరుగుతుంది. క్రీడా కారులు పోటీలలో విజయం సాధిస్తారు. మిత్రులు సహకరిస్తారు. పరాక్రమంతో కార్యములు సాధిస్తారు. ఆరోగ్యం, భూ, వస్త్ర లాభం, వృత్తిలో అభివృద్ధి, గౌరవ సత్కారములు. ప్రభుత్వ ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయవలసి వస్తుంది. స్త్రీలను రహస్యంగా కలుసుకొని వారికి విలువైన కానుకలు ఇస్తారు. స్పెక్యులేషన్ చేయు వారు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. న్యాయవాద వృత్తిలో విజయ అవకాశములు ఎక్కువగా ఉంటాయి. వాహన, వస్త్ర లాభం. భార్య ద్వారా ధన ప్రాప్తి. పుణ్య కార్యాలలో పాల్గొంటారు. దేవాలయాల అభివృద్ధికి సహాయపడతారు.

**మే :** నూతన వ్యాపారములు ప్రారంభించుటకు కావలసిన ధనం ప్రాప్తిస్తుంది. ఆపదలలో ఉన్న స్త్రీకి అన్నివిధాల సహాయపడతారు. దూరప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. పోటీలలో విజయం సాధిస్తారు. ఆత్మరక్షణకు కావలసిన విద్యలు నేర్చుకుంటారు. అన్నదమ్ములు సహకరిస్తారు. జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి వచ్చి ఆదాయం పెరుగుతుంది. సంతానం కోరుకునే దంపతులు శుభ వార్తలు వింటారు. పిల్లల ఉన్నత విద్య కొరకు దూర ప్రాంతములకు పంపిస్తారు. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు మార్చుకుంటారు. వైద్యశాలలో ఉన్న బంధువులను పరామర్శిస్తారు. మహిళలకు ఉన్నత పదవులు లభిస్తాయి. ఎంట్రన్స్ పరీక్షయందు విద్యార్థులు విజయం సాధిస్తారు. దానములు, ధర్మములు ఎక్కువ చేస్తారు. కడుపు నొప్పి, అజీర్ణం వంటి వ్యాధులు బాధిస్తాయి. వాదనలలో గెలుస్తారు.

**జూన్ :** విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకు బలవంతపు బదిలీలు ఉంటాయి. తల్లి ఆరోగ్యం క్షీణిస్తుంది. దూర ప్రాంతములకు వలస వెళ్ళవలసి వస్తుంది. మనస్సుకు కష్టం కలిగించే వార్తలు వింటారు. వారసత్వ సంపద, ఆస్తి లభిస్తుంది. పిల్లలు ఉన్నతవిద్య కొరకు దూరప్రాంతములకు వెళ్ళవలసి వస్తుంది. స్త్రీలకు నూతన ఉద్యోగం లభిస్తుంది. సంతానం యొక్క ఉన్నతవిద్య కొరకు ఎక్కువ మొత్తంలో ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. స్త్రీలు అలంకరణ కొరకు విలువైన వస్తువులు కొంటారు. వాహనములు మారుస్తారు. బధువుల గృహంలో విడిది చేస్తారు.



న్యాయ పోరాటంలో గెలుస్తారు. క్రీడాకారులకు మంచి అవకాశములు వస్తాయి. ప్రేమికులు దూరం అవుతారు.

**జూలై :** వ్యక్తిగత ప్రతిష్ట పెరుగుతుంది. నూతన సాంకేతిక విద్యలు నేర్చుకుంటారు. ప్రభుత్వ అధికారుల మన్ననలు పొందుతారు. ధైర్యంతో ముందడుగు వేస్తారు. క్రీడాకారులకు, రక్షణ శాఖలోని ఉద్యోగులకు అభివృద్ధి, ఉన్నత పదవి లభిస్తుంది. నాయకులుగా రాణిస్తారు. మిత్రులతోను, సాధువుల తోను విరోధం వస్తుంది. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. అనుకోని దుస్సంఘటనలు జరుగును. స్థానభ్రంశము, వృథా సంచారము, స్త్రీలతో విరోధములు, వ్యసనములపై ఆసక్తి పెరుగును. వృత్తిలో పోటీ పెరుగుతుంది. భూములు అభివృద్ధికి ప్రయత్నం చేస్తారు. వ్యవసాయమునకు కావలసిన యంత్రములు కొంటారు. గృహ నిర్మాణం కొరకు ప్రయత్నం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారములలో లాభం వస్తుంది. కంటి సబంధ వ్యాధులు. గురువులను సత్కరిస్తారు. ఆధ్యాత్మిక కేంద్రాలలో నిద్ర చేస్తారు.

**ఆగస్టు :** మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. నూతన అలంకార వస్తువులు ప్రాప్తిస్తాయి. వ్యవహార శైలిలో మార్పు వస్తుంది. హుందాగా, ఠీవిగా ఉండ టానికి ప్రయత్నం చేస్తారు. వాదనలలో ఎదుటివారిని మెప్పిస్తారు. స్థిరాస్థులపై సమస్యలు వస్తాయి. వృత్తి వ్యాపారములలో తీవ్రమైన పోటీ ఉంటుంది. దూర ప్రాంతములకు ప్రయాణించవలసి వస్తుంది. ఒక ఆధ్యాత్మిక కేంద్రంలో కొద్ది రోజులు ఉండాలన్న మీ కోరిక నెరవేరుతుంది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనాథ ఆశ్రమాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు మిత్రులతో కలసి వాటి అభివృద్ధికి కావలసిన ధనం అందచేస్తారు. వివాహం కాని వారికి వివాహం నిశ్చయం అవుతుంది. స్త్రీలకు మంచి ఉద్యోగం లభిస్తుంది. వారి అర్హతకు తగిన వరుడు లభిస్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు దూర ప్రాంతంలో ఉద్యోగం లభిస్తుంది. ఒక అందమైన స్త్రీతో పరిచయం కలుగుతుంది.

**సెప్టెంబర్ :** విద్యార్థులు, నిరుద్యోగులు మౌఖిక, వ్రాత పరీక్షలలో అనూహ్యంగా విజయం సాధిస్తారు. వ్యక్తిగత ఆకర్షణ పెరుగుతుంది. కంప్యూటర్ రంగంలోవారికి నూతన ఉద్యోగ అవకాశములు వస్తాయి. స్పెక్యులేషన్, షేర్స్ బిజినెస్‌లు చేయువారు చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. నూతన పెట్టుబడులకు ఇది సమయం కాదు. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. రహస్య శత్రువులు ఎక్కువ అవుతారు. ఉద్యో గస్తులకు దూర ప్రాంతమునకు బదిలీ అవుతుంది. క్రీడాకారులు ఆటలలో నైపుణ్యం



Dr. Edupuganti Padmaja Rani

పెంచుకొనుటకు నిపుణులను సంప్ర దిస్తారు. ఒక మంచి గురువు లభిస్తారు. భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. స్త్రీలతో పరిచయం వలన కొన్ని విమర్శలు ఎదుర్కొనవలసి వస్తుంది. ధనం ఎక్కువగా ఖర్చు అవుతుంది. ఆపదలో ఉన్న ఒకరికి సహాయం చేస్తారు. ధర్మ ప్రసంగాలు వింటారు. పుణ్య కార్యక్రమాలలో పాల్గొంటారు.

**అక్టోబర్ :** మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు అవకాశం వస్తుంది. ధన సంపాదన కొరకు నూతన మార్గాలు అన్వేషిస్తారు. కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు వంటివి ప్రారంభిస్తారు. స్త్రీల నుండి, మిత్రుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. మీ తరువాత జన్మించినవారికి విదేశ ఉపాధి అవకాశములు లభి స్తాయి. మీ యొక్క ఆలోచనలు, సలహాలు ఇతరుల అభివృద్ధికి కారణం అవుతాయి. పిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పడుట వలన వారికి వైద్య సేవలు అవసరం అవుతాయి. రాజకీయ నాయకులకు వారి సేవకులకు తగిన గుర్తింపు వస్తుంది. వ్యవసాయ దారులు ఆశించిన ఫలితం దక్కుతుంది. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. అజీర్ణ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. న్యాయ వాదులు, వైద్యులు సహకరిస్తారు.

**నవంబర్ :** సాహసమైన వృత్తులలో ఉన్నవారు, రజణ శాఖలోని వారు, వాహనములు వేగముగా నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. భార్యకు అనారోగ్యం వలన వైద్యశాలలో చేర్పించవలసి ఉంటుంది. స్థిరచరాస్థులు అమ్మే ప్రయత్నా చేస్తారు. వృత్తిలో క్రిందిస్థాయి వ్యక్తులనుండి మాట పడవలసి వస్తుంది. మీ ఆత్మీయులలో ఒకరు ఆపదలో చిక్కు కుంటారు. ఆస్తుల విషయంలో బంధులతో చికాకులు ఏర్పడ తాయి. స్త్రీలు అనారోగ్యంతో బాధపడవలసి ఉంటుంది. క్రిమినల్ లాయర్స్‌కు, డాక్టర్లకు చేతినిండా పని దొరుకుతుంది. మనశ్శాంతి కొరకు ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శిస్తారు. గుప్త దానాలు చేస్తారు. దైవభక్తి, గురువులపై గౌరవం పెరుగుతుంది.

**డిశంబర్ :** సాంకేతిక విద్యనభ్యసించిన విద్యార్థులకు మంచి వేతనంతో గుర్తింపు పొందిన సంస్థలలో ఉద్యోగం లభిస్తుంది. ప్రేమికుల మధ్య ఉన్న మనఃస్పర్థలు తొలగి పోవును. భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగుతాయి. ఆత్మ రక్షణకు ఉపయోగడే విద్యలు నేర్చుకుంటారు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. స్పెక్యులేషన్ వ్యాపారస్తులు వారి అంచనాలు నిజం అవుతాయి. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. భూములపైన,



స్థిరాస్థులపైన ఆదాయం లభిస్తుంది. ఉద్యోగం మారుటకు ఇది సరైన సమయం. మనసులో ఉన్న విషయం ఇష్టమైన వారికి తెలియజేయండి.

**జనవరి :** చేస్తున్న వృత్తి వ్యాపారములలో మార్పు వస్తుంది. మీ ఆలోచనలు, సలహాలు ఇతరుల అభివృద్ధికి సహకరిస్తాయి. బంధువర్గం వారితో విభేదాలు వస్తాయి. దుష్టుల సాంగత్యంతో ఎంత హాని కలుగుతుందో అనుభవపూర్వకంగా తెలుసు కుంటారు. ఆదాయంకంటే ఖర్చులు పెరుగుతాయి. అయితే ఏదోవిధంగా ధనం చేతికి అందుతుంది. మీ యొక్క మాటలలోను, చేతలలోను కోపం కనబడు తుంది. బాధ్యతలు నిర్వహించడంలో జాగ్రత్త వహించడం మంచిది. ఆదాయ ప్రాప్తికి కొత్త మార్గాలు అన్వేషిస్తారు. స్థిరచరాస్థులవల్ల లాభం కలుగుతుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్ వ్యాపారస్తులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీ సహాయం కోరివచ్చిన వారికి వట్టి చేతులతో పంపకుండా వారికి కావలసిన సహాయం చేస్తారు. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**ఫిబ్రవరి :** వృత్తి ఉద్యోగాలలో ఆకస్మిక అభివృద్ధి ఉంటుంది. వివిధ మార్గముల ద్వారా ధనం అందుతుంది. విద్యావంతులకు, మేధావులకు తగిన గుర్తింపు వస్తుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సంతానంలో ఒకరిని ఉన్నతవిద్య కొరకు దూర ప్రాంతం పంపే ప్రయత్నాలు చేస్తారు. శుభకార్యముల కొరకు పిల్లల చదువు కొరకు పెద్ద మొత్తం ఋణం చేయవలసి వస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు చేయవలసినపుడు ఇతరుల సలహాలు తీసుకోవడం మంచిది. వృత్తిలో ఇతరుల జోక్యం ఎక్కువ అవుతుంది. భార్యకు అనారోగ్యం కలుగును. ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెరుగును. గుప్త దానాలు చేస్తారు. ఆజీర్ణం, చర్మసంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. స్త్రీలతో స్నేహం లాభిస్తుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్త్ర ప్రాప్తి.

**మార్చి :** జీవిత భాగస్వామికి అనారోగ్య కారణంగా ఎడబాటు పెరుగుతుంది. కార్యాలయాలలో గొడవలు జరిగే అవకాశం ఉన్నది. శారీరిక బాధలు కలుగవచ్చు. గుప్త రోగాలు బయట పడతాయి. మంచి వ్యక్తులతో సత్సంబంధాలు పెరుగుతాయి. వృత్తి వ్యాపారములలో ధనం పుష్కలంగా లభిస్తుంది. పిల్లల భవిష్యత్తు గురించి తగిన నిర్ణయాలు తీసుకుంటారు. వారి అభివృద్ధికి ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో మార్పు వస్తుంది. మేధావులు, జ్యోతిష్కుల సలహాలు స్వీకరిస్తారు. క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రేమ వ్యవహారంలో నిరాశ కలుగుతుంది. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు వస్తాయి. గర్భవతులు తగిన జాగ్రత్తులు తీసుకోవాలి.



Dr Edupuganti Padmaja Rani



# కర్కాటకరాశి ఫలితములు

**పునర్వసు 4 పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము హీ, హూ, హే, హొ, డా, డీ, డూ, డే, డో అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 08 - వ్యయం 11 | రాజపూజ్యం 03 - అవమానం 03 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరం వీరికి అన్ని రంగాలలో అభివృద్ధి ఉంటుంది. ఉన్నతవిద్య, గృహ నిర్మాణం, వివాహం వంటి శుభకార్యములు జరుగు తాయి. విదేశములలో ఉన్నతవిద్య కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. ఈ రాశి వారికి గురువు మే 17 వరకు దశమ స్థానమందు తదుపరి లాభ స్థానమందు ఉండుటచే బంధువుల నుండి సహాయం. రావనుక్ను బాకీలు వసూలు అగుట జరుగును. వీరు శత్రువులు అనుకున్న వారు మిత్రులుగా మారతారు. గతంలో వీరు పడిన శ్రమకు తగిన గుర్తింపు వస్తుంది. తండ్రి నుండి లాభం పొందుతారు. ప్రయత్నించిన పనులకు పెద్దల సహకారం లభిస్తుంది. శని ఈ రాశి వారికి మే 15 వరకు చతుర్ధ స్థానమందు తదుపరి ఆగష్టు 4 వరకు తృతీయ స్థానమందు తిరిగి సంవత్స రాంతము వరకు చతుర్థ స్థానమందు సంచరించును. అన్నదమ్ములతో మాట పట్టింపులు. ధైర్యము కోల్పోవుట, ప్రయత్నిస్తున్న పనులు మధ్యలో ఆగి పోవును. మోకాళ్ళ నొప్పులు, చెవిపోటు వంటివి ఇబ్బంది కలిగిస్తాయి. శని అర్ధాష్టమి సంచారము వలన గృహములో శాంతి లేకపోవుట, జీవనోపాధి కొరకు దూరప్రాంతములకు వెళ్ళుట జరుగును. కావున ఈ రాశివారు శని గ్రహమునకు తైలాభిషేకం జరిపించు కొనుట వలన శుభ ఫలితము పొందుతారు. ఉగాది నుండి డిశంబర్ 23 వరకు రాహువు 5వ ఇంట, కేతువు 11వ ఇంట తదుపరి రాహువు చతుర్థమందు కేతువు దశమ స్థానమందు సంచారము చేయుట వలన గొప్పవారితో పరిచయాలు, రాజకీయ వ్యవహారములు విజయవంతమగును. మాతృ సౌఖ్యం తగ్గును. చెడు సహవాసములు చేయుదురు. సంతానమునకు బాధలు కలుగును. అజీర్ణ సంబంధ వ్యాధులు కలుగును. వృత్తి వ్యాపారములందు ఒడుదుడుకులు



కలుగును. సుఖ మార్గములు ద్వారా ధనం సంపాదిస్తారు. పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు.

**ఏప్రిల్ :** నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానంలో ఒకరికి దూర ప్రాంతంలో ఉద్యోగం రావటం వలన కుటుంబానికి దూరం అగును. భూమికి సంబంధించిన లావాదేవీలలో ధన లాభం కలుగుతుంది. విద్యార్థులు ఉన్నతవిద్యలో చేరేందుకు కావలసిన ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నత పదవితోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది. బంధువుల రాకపోకల వలన ఖర్చులు విపరీతంగా పెరుగును. స్త్రీల నుండి సహకారం లభిస్తుంది. నూతన ప్రణాళికలకు ఆలోచనలు అమలు చేయుటకు తగిన సమయం. ఆరోగ్యం గురించి వైద్యులను సంప్ర దిస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగును. నూతన స్త్రీతో పరిచయం కలుగును.

**మే :** పిల్లలు ఆర్థికంగా సహాయపడతారు. సంతానం కోరుకునే దంపతుల కలలు నిజం అవుతాయి. స్పెక్యు లేషన్ వ్యాపారస్థులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. షేర్లపైన పెట్టుబడులు పెట్టేవారు అనుభవజ్ఞులైన వారి సలహా తీసుకోవడం మంచిది. విదేశంలో విద్య, ఉద్యోగం కొరకు ప్రయత్నం చేసే వారికి అవకాశాలు వస్తాయి. స్త్రీలతో పరిచయం కలుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు వస్తాయి. తండ్రి కీర్తి ప్రతిష్టలు పెరుగు తాయి. తల్లి ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడవలసి వస్తుంది. స్వంత ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ప్రేమికుల మధ్య అవగాహనా లోపం ఏర్పడుతుంది. తల్లి తరపు బంధువులు ఆర్థికంగా సహకరించి అభివృద్ధికి కృషి చేస్తారు.

**జూన్ :** ఉద్యోగస్తులు కోరిన చోటుకి బదలీ జరుగు తుంది. కంట్రాక్టర్లకు రావలసిన ధనం చేతికి అందు తుంది. కోర్టు వ్యవహారములు అనుకూలంగా ఉంటాయి. గతంలో వాయిదా పడిన పనులు తిరిగి ప్రయత్నించిన పూర్తి అగును. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. ఆర్థికంగా ఇబ్బందులు కలుగును. స్త్రీలకు అనారోగ్యం కలుగును. గర్భవతులుగా ఉన్న స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. షేర్ల బిజినెస్ చేయువారు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. ఆరోగ్య విషయంలో వైద్యులను సంప్రదించవలసి వస్తుంది. స్థిరాస్థులపై ఉన్న సమస్యలు పరిష్కారం అగును. ఉద్యోగరీత్యా కుటుంబానికి దూరంగా ఉండవలసి వస్తుంది. గతంలో చేసిన పొరపాట్లకు తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుంది.



Dr. Edupuganti Padmaja Rani

**జూలై :** దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం అగును. వృత్తిలో రావలసిన అభివృద్ధి వస్తుంది. దైవభక్తి గల ఒక స్త్రీతో పరిచయం అవుతుంది. జ్యోతిష్కులను, గురువులను కలుసుకొని వారి సలహాలు స్వీకరిస్తారు. శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికుల మధ్య అవగాహనా లోపం ఏర్పడుతుంది. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం పొందుతారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ వంటివి వస్తాయి. ఉద్యోగుల మధ్య పోటీ తత్త్వం ఏర్పడుతుంది. కొంతమంది మీరు అభివృద్ధిలోకి రాకుండా ప్రయత్నం చేస్తారు. ఋణములు వసూలు అగును. ఆర్థిక పరిస్థితి చక్క బడుతుంది. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఆగష్టు :** వ్యక్తిగత ప్రతిష్ట పెరుగుతుంది. నూతన సాంకేతిక విద్య నేర్చుకునే ప్రయత్నం జరుగుతుంది. అదనపు ఆదాయం కొరకు నూతన ప్రయత్నాలు చేస్తారు. ప్రభుత్వ ఉ ద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహ ఉద్యోగులు, అధికారుల వేధింపులకు గురి అవుతారు. ముఖ్యమైన పనులు మధ్యలో ఆగే అవ కాశం ఉంది. గర్భవతులు తగిన జాగ్రత్తలు తీసు కోవాలి. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. ఋణ ప్రయత్నాలు ఫలించి పెద్ద మొత్తంలో ధనం చేతికి అందుతుంది. పెద్దవారినుండి విలువైన కానుకలు బహుమతిగా వస్తాయి. అధికారంలో ఉన్న ఒక స్త్రీ నుండి సహాయ సహకారములు లభిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు వాయిదా పడే అవకాశం ఉన్నది. స్త్రీలను రహస్యంగా కలుసుకుంటారు. కుటుంబంలో స్త్రీల మధ్య విభేదములు వస్తాయి. రాజకీయ నాయకులకు గుర్తింపు, పలుకుబడి పెరుగును. నిరుద్యోగులకు వాణిజ్య రంగంలో ఉ పాధి అవకాశములు లభిస్తాయి. బంధువుల గృహంలో బస చేస్తారు. విందు కార్య క్రమాలలో పాల్గొంటారు.

**సెప్టెంబర్ :** కుటుంబ విషయాలు అసంతృప్తిగా ఉంటాయి. దాచుకున్న ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. ఆకర్షణగా ఉండటానికి ప్రయత్నం చేస్తారు. నూతన అలంకార వస్తువులు సమకూర్చుకుంటారు. ఉపా ధ్యాయులు, లాయర్లు, జ్యోతిష్కులకు ఆదాయం పెరుగుతుంది. విదేశ ఉద్యోగ ప్రయత్నములు ఫలి స్తాయి. గృహవాతావరణం, మానసిక అశాంతికి గురి చేస్తుంది. స్పెక్యులేషన్ వ్యాపారం చేయువారు అనుభవజ్ఞుల సలహా తీసుకోవటం మంచిది. మీరు ఇచ్చిన సలహాల వలన ఇతరులు నష్టపోయే అవకాశం ఉన్నది. గురువులను కలుసుకొని వారి సూచనలు, సలహాలు అమలు చేస్తారు. తండ్రి, గురు సమానులైన పెద్దలనుండి ప్రోత్సాహం లభిస్తుంది. మనస్సులో భక్తి భావం పెరుగుతుంది. మీలో ఉన్న కొన్ని చెడు అలవాట్లకు స్వస్తి చెబుతారు.



స్థల మార్పు జరుగును. కుటుంబంలో ఒకరి అనారోగ్యం ఆందోళన కలిగి స్తుంది. స్థిరాస్థుల అభివృద్ధికి కృషి చేస్తారు. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది.

**అక్టోబర్ :** ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్థుల లావా దేవీలలో ఆదాయం లభిస్తుంది. వ్యాపారస్తులు ప్రత్యర్థుల కన్నా ముందుండి లాభాలు సంపాదిస్తారు. నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షలయందు విజయం పొందుతారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ఉద్యోగస్తులకు దూరప్రాంతములకు బదిలీలు జరుగును. వ్యవసాయదారులు అధిక పెట్టుబడులు పెట్టినప్పటికీ తగిన ఫలితం పొందక పోవచ్చును. పిల్లల నడవడికను గమనించవలసి ఉంటుంది. ప్రేమ పేరుతో మోసపోయే అవకాశం ఉన్నది. ఇష్టమైన వస్తు ప్రాప్తి. సువర్ణ ఆభరణ లాభం. సినిమా రంగంలో ఉన్న వారికి గుర్తింపు. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి పెరుగుతుంది. వాహనములు జాగ్రత్తగా నడపాలి.

**నవంబర్ :** స్నేహితులను కలుసుకుంటారు. వృత్తిరీత్యా ప్రయాణులు చేయవలసి వస్తుంది. ఉద్యోగస్తులకు ఇష్టంలేని బదిలీలు జరుగవచ్చును. బంధువుల మధ్య గొడవలు గృహంలో అశాంతికి కారణం అవుతాయి. స్థిరాస్థులు అమ్మే ప్రయత్నం చేస్తారు. అర్థాష్టమశని ప్రభావం వలన మనస్సుకు కష్టం కలిగించే సంఘటనలు జరుగుతాయి. తల్లి ఆరోగ్యం క్షీణిస్తుంది. ప్రభుత్వ అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. పుత్ర సంబంధమేన వ్యధ. ఋణదాతలతో విరో ధములు. చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి. మీ బంధువులలో ఒకరికి ప్రమాదం జరుగుతుంది. విద్యార్థులు అనవసర విషయాలలో పాల్గొని విద్యలో వెనుకబడతారు.

**డిశంబర్ :** సంతానం వలన దిగులు. బంధువుల నుండి ఇబ్బందులు. ఆటంకాలతో ఆగిన పనులు ముందుకు కదులుతాయి. మీరు గురువుగా భావించే వారి ద్వారా లాభాలు పొందుతారు. ఉన్నత అధి కారులతో జాగ్రత్తగా ఉండాలి. వృద్ధులకు శరీరం కష్టం. అనారోగ్యం కలిగించే అవకాశం ఉన్నది. ధర్మ కార్యాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశములు వస్తాయి. నూతన వాహన ప్రాప్తి. గృహ అవసరాలకు విలువైన వస్తువులు సమ కూరుతాయి. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం రావం వలన మీపై ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రభుత్వ ఉ ద్యోగులు సంబంధంలేని గొడవలలో ఇరు క్కుంటారు. మేధావులతో కలసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు.



Dr Edupuganti Padmaja Rani

**జనవరి :** శరీర ఆరోగ్యం బాగుపడుతుంది. శత్రువులు రాజీకి వస్తారు. గవర్నమెంట్ ఆఫీలయందు జరుగ వలసిన పనులు అధికారల సహకారంతో పూర్తి చేసుకుంటారు. పురాణ శ్రవణం. ప్రభుత్వ ఉద్యో గులకు కీలకమైన బాధ్యతలు అప్పజెపుతారు. సంతాన వృద్ధి. స్థిరాస్థులు అమ్మాలనే ఆలోచన చేస్తారు. వాహనములు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి. వాహన ప్రమాదములు జరిగే అవకాశం ఉన్నది. మనస్సుకు కష్టం కలిగించే వార్తలు వినవలసి వస్తుంది. విదేశ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అక్రమ మార్గాల ద్వారా ధనం సంపాదించే ఆలోచన వస్తుంది. తల్లి ఆరోగ్యం విషయంలో ఖరీదైన వైద్యం చేయించ వలసి వస్తుంది. గురువుల ఆశీస్సులు పొందుతారు.

**ఫిబ్రవరి :** భార్యకు అనారోగ్యము కలుగును. పొట్టకు సంబంధించిన అనారోగ్యము కలుగును. ప్రతి విషయంలో నిస్పృహ కలుగును. సరిహద్దు తగాదాలు, ద్వేష భావములు పెరుగును. సంతానమునకు అనారోగ్యము కలుగును. అనవసర ప్రయాణముల వలన ధనము, కాలము నష్టమగును. దూరప్రాంతము లలో నివసించవలసి వచ్చును. భూమికి సంబం ధించిన వ్యవహారములలో లాభం. ఆకస్మిక ప్రమాద ములు జరుగవచ్చును. ఋణ ప్రయత్నాలు ఫలించిన శుభకార్యములలో పాల్గొంటారు. శుభవార్తలు వింటారు. వ్యాపార భాగస్తులతో విభేదములు. గృహంలో కలతలు. తల్లి అనారోగ్య సమస్యలు, చెడు ఆలోచనలు, చెడ్డవారి సలహాలు విని అయినవారిని దూరం చేసుకుంటారు. కోర్టు సమస్యలు వాయిదా పడును. ఉపాధ్యాయులకు, జ్యోతిష్కులకు ఆర్థిక లాభం. దైవభక్తి పెరుగును. ఆకస్మిక ధన లాభం. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్ ద్వారా ధనాగమనం. ఉద్యో గులకు అనవసర బదిలీలు. వృత్తిలో అపకీర్తి.

**మార్చి :** భాగస్వాములతో కలహములు. ఆకస్మిక ప్రయాణములు. ధన నష్టము. శారీరిక ఇబ్బందులు కలుగును. శక్తికి మించిన కార్యములు చేయవలసి వచ్చును. గృహంలో మార్పులు చేర్పులు చేయుదురు. సంతానం అభివృద్ధికి వ్యయం చేయుదురు. స్నేహితుల సహాయ సహకారములు లభించును. పదవీ లాభం. స్థిరాస్థులు కొనుటకు ప్రయత్నం చేస్తారు. ఆరోగ్యముపై శ్రద్ధ వహించవలెను. అధికారుల వలన భయము. బంధువుల రాకపోకలవలన ధన నష్టము. గృహంలో విలువైన వస్తువులు పోవును. వాహనములు రిపేర్లు చేయిస్తారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తారు. గురువుల ఆశీస్సులు లభించును. స్త్రీలతో పరిచయం వలన చెడ్డపేరు వచ్చును.





# సింహరాశి ఫలితములు

మఖ 1,2,3,4 పాదములు పుబ్బ 1,2,3,4 పాదములు ఉ.ఫ. 1 పాదము

**మీ పేరులో మొదటి అక్షరము మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 11 – వ్యయం 05 | రాజపూజ్యం 06 – అవమానం 03 |

ఈ రాశి వారికి గురువు సంవత్సరాది నుండి మే 17 వరకు భాగ్య స్థానమందు సంచారము వలన పెద్దల ఆశీస్సులు లభించును. విదేశ ప్రయాణములు కలసి వస్తాయి. ఉన్నతవిద్య అవకాశములు వస్తాయి. పిల్లల యొక్క అభివృద్ధి, సంతానవృద్ధి, కుటుంబ గౌరవము పెరుగను. మే 17 నుండి సంవత్సరం చివరి వరకు వృత్తి స్థానమందు .... సంచారము వలన వృత్తి యందు ఆకస్మిక అభివృద్ధి. వృత్తియందు మార్పుకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి.

సంవత్సరాది నుండి 23.12.2012 వరకు రాహువు చదుర్థమందు కేతువు దశమ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు రాహువు తృతీయమందు కేతువు భాగ్యమందు సంచరించును. ఈ కారణంగా తల్లికి కష్టములు కలుగును. పర స్త్రీలతో సాంగత్యము ఏర్పడును. గృహంలో అశాంతి వాతావరణం ఏర్పడును. మిత్రులతో శత్రుత్వము ఏర్పడును. చెవి, గొంతుకు సంబంధించిన వ్యాధులు ఏర్పడును. సాహసంతో చేసే వృత్తులయందు విజయం లభిస్తుంది. ఉద్యోగ, వ్యాపారములలో అభివృద్ధి ఉంటుంది. దైవభక్తి పెరుగును. పుణక్షేత్రములు సందర్శిస్తారు. వాహన ప్రమాదములు జరిగే అవకాశం ఉన్నది. అనుకున్న పనులు ఆలస్యం అగును. శని సంవత్సరమంతయూ తృతీయ స్థానమందు మరల వక్రముచే మే 15 నుండి ఆగష్టు 4 వరకు సంచారము చేయును. తృతీయ స్థానమందు శని సంచార సమయంలో శుభ ఫలితములు ఇచ్చును. చాలాకాలంగా వేధిస్తున్న ఆర్థిక, కుటుంబ సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. రాజకీయ రంగంలో ఉన్న వారికి, కార్మిక నాయకులకు గుర్తింపు,



Dr. Edupuganti Padmaja Rani

హోదా లభిస్తాయి. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. దూరమైన ఆప్తులు తిరిగి దగ్గరవుతారు.

**ఏప్రిల్ :** రాజకీయ, వృత్తి, ఉద్యోగాలలో చురుకుగా పాల్గొంటారు. రహస్య మార్గములలో ధనం సంపాదిస్తారు. పెద్దవారి ఆగ్రహమునకు గురి అవుదురు. బంధువుల రాకపోలకు ఎక్కువ అగుట వలన ధనం ఎక్కువగా ఖర్చు అగును. కొత్త శత్రువులు ఏర్పడతారు. వృత్తిలో పోటీని ఎదుర్కొని ధైర్యంగా నిలబడతారు. పిల్లల అభివృద్ధి గర్వకారణం అవుతుంది. విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. ఉష్ణ సంబంధ వ్యాధులచే బాధింపబడతారు. స్థిరాస్థుల వలన లాభం. పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు. వ్యక్తిగత గౌరవం పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తారు. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా పడినప్పటికీ తిరిగి ప్రయత్నం చేసినచో పూర్తి అగును. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. నూతన పదవీ లాభం, మిత్ర సౌఖ్యం.

**మే :** సంతాన సౌఖ్యం అభివృద్ధి. వృత్తిలో మార్పు వస్తుంది. నూతన ఉద్యోగ ప్రయత్నం సిద్ధిస్తుంది. కొద్దిపాటి అడ్డంకులు ఏర్పడినప్పటికీ అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. మీ తండ్రి లేదా కుమారుని గుర్తింపు వస్తుంది. రాజకీయ నాయకులు చురుకుగా ప్రజా సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. తల్లి ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడవలసి వస్తుంది. భార్యాభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు వస్తుంది. సంతానం కోరే దంపతులు శుభవార్తలు వింటారు. పెద్దవారి ఆశీస్సులు లభిస్తాయి. శిష్యులతో కలసి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారి పేరు ప్రతిష్టలు పెరిగి గుర్తింపు వస్తుంది. రాజకీయ నాయకులకు పదవీ లాభం. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. కంటి, శిరో సంబంధ వ్యాధులు బాధిస్తాయి.

**జూన్ :** జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగం వస్తుంది. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులతో మనఃస్పర్థలు ఏర్పడతాయి. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వివాహ సంబంధాలు నిశ్చయం అవుతాయి. ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. అనాథ శరణాలయాలకు ఆర్థికంగా సహకరిస్తారు. ప్రతిఫలం ఆశించకుండా ఇతరులకు



సహాయం చేస్తారు. మీ కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో బాధపడతారు. బంధువుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. చెడ్డవారితో స్నేహం చేస్తారు. దూర స్నేహితులను కలుసుకుంటారు. శరీర ఆరోగ్యం బాగుపడుతుంది. వృత్తిలో హోదా గౌరవం పెరుగుతాయి. స్త్రీల నుంచి సహాయం లభిస్తుంది. చెడు అలవాట్లకు స్వస్తి చెబుతారు.

**జూలై :** స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. వ్యవసాయ అవసరాలకు ఆధునిక యంత్రాలు సమకూర్చుతారు. నూతన వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెడతారు. ఉద్యోగస్తులు అధికారులనుండి, సహ ఉద్యోగుల నుండి వేధింపులకు గురౌతారు. సాంకేతిక విద్యలో చేరే విద్యార్థులకు బ్యాంకులనుండి విద్యా ఋణం లభిస్తుంది. వృత్తిలో హోదా, గౌరవం పెరిగి ఇతరుల అసూయకు గురి అగుదురు. రాజకీయ నాయకులకు పదవి లభిస్తుంది. ప్రభుత్వ కాంట్రాక్టులు లభిస్తాయి. భాగస్తులు సహకరిస్తారు. సినిమా రంగంలో వారికి గుర్తింపు వస్తుంది. దేవాలయాల అభివృద్ధికి మీ వంతు కృషి చేస్తారు. పండితులను, గురువులను సత్కరిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ఆగస్టు :** స్థానభ్రంశము. రక్త సంబంధీకులకు అనారోగ్యము. మిత్రులతో విరోధములు. ధన నష్టములు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. శరీరమునకు విశ్రాంతి లేకపోవుట, గాయములు. పిల్లల విద్య కొరకు ఎక్కువ మొత్తంలో ధనం చెల్లించవలసి వస్తుంది. మీ సంతానంలో ఒకరికి విదేశంలో విద్యావకాశం వస్తుంది. ఎలక్ట్రానిక్ వస్తువులు కొంటారు. మర్యాదపూర్వకంగా అధికారులను కలుసుకుంటారు. స్త్రీ స్నేహితుల సహకారం లభిస్తుంది. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. వ్యసనములకు దూరంగా వుండే ప్రయత్నం చేస్తారు. గురువులను కలుసుకుంటారు. మనశ్శాంతి కొరకు దైవప్రార్థనలు చేస్తారు. అనాథలకు సహాయం చేస్తారు.

**సెప్టెంబర్ :** బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. సంతానం వలన చింత. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇష్టం లేకపోయినా అనవసర వ్యక్తులకు ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. గృహ విషయాలలో చికాకులు ఎక్కువగా ఉంటాయి. వ్యాపారస్తులు ఆశించిన లాభములు పొందలేరు. ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుంది. సోదరులతో విభేదములు వస్తాయి. స్థిరాస్థులపై ఆదాయం వస్తుంది. పెద్ద సంస్థలు నడిపే వారికి కార్మికుల వలన చికాకులు వస్తాయి.



Dr Edupuganti Padmaja Rani

మిత్రుల నుండి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందుతుంది. పెద్దలను గౌరవిస్తారు.

**అక్టోబర్ :** చాలాకాలంగా మీ మనస్సులో ఉన్న ఆలోచనలను అమలు చేస్తారు. వృత్తిలో అభివృద్ధి వస్తుంది. గృహ, వాహన లాభం కలుగుతాయి. హుందాగా కనబడటానికి ప్రయత్నం చేస్తారు. వ్యవసాయం, వ్యాపారములలో లాభం తగ్గుతుంది. ఇతరుల వల్ల మోసపోవుదురు. ఆయాసము, దేహమునకు ఉష్ణ సంబంధ వ్యాధులు కలుగును. కోర్టు వ్యవహారములలో జయం, క్రీడాకారులు పోటీలలో గెలుపొందుతారు. పరాక్రమంతో, సాహసంతో కూడిన కార్యక్రమాలు చేయుదురు. టెక్నికల్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి. మీ తోడబుట్టిన వారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. భోజన సౌఖ్యం తగ్గుతుంది. ఖరీదైన వాహనములలో ప్రయాణం చేస్తారు. స్త్రీలతో పరిచయం అవుతుంది.

**నవంబర్ :** తీర్థయాత్రలు చేస్తారు. దైవభక్తి పెరుగుతుంది. ఇతరులను సన్మార్గంలో పెట్టే ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులపై ప్రత్యర్థులు ఎదురుదెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తారు. మీకు అత్యంత ఆప్తుడైన వ్యక్తి ప్రమాదంలో చిక్కుకుంటాడు. స్నేహితులతో విరోధం వస్తుంది. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అన్న సందిగ్ధంలో పడతారు. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. పనుల వత్తిడి వల్ల కుటుంబ విషయాలలో శ్రద్ధ పెట్టలేకపోతారు. దేవాలయాలు, ఆశ్రమాల అభివృద్ధికి మీ వంతు కృషి, సహాయం చేస్తారు. భూమికి సంబంధించిన గొడవల వలన బంధువులతో విరోధం వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహంగా ఉంటుంది.

**డిశంబర్ :** నూతన వ్యాపార ప్రారంభమునకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటారు. బంధువుల నుండి, మిత్రుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. మనస్సుకు కష్టం కలుగుతుంది. ప్రేమ వ్యవహారములకు అవరోధం ఏర్పడుతుంది. అకాల భోజనం, వ్యాపార, వ్యక్తిగత అవసరాలకు నూతన సిబ్బందిని నియమించుకుంటారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహనములు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. అనుకోని సంఘటనలు జరుగును. ప్రమాదకరమైన వార్తలు వింటారు. సినిమారంగంలో వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయ నాయకులకు వారి అనుచరుల వలన చెడ్డపేరు వస్తుంది. మాతృవర్గం వారితో విభేదము. భూమికి సంబంధించిన గొడవలు పరిష్కారం అగును. కోర్టు వ్యవహారములలో జయం కలుగుతుంది. ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వస్తుంది.



**జనవరి :** శారీరిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అజీర్ణము, వెన్ను నొప్పి, ఉష్ణ సంబంధ వ్యాధుల వలన బాధపడవలసి వస్తుంది. బంధుమిత్రులతో విరోధం తీవ్రస్థాయిలో ఉంటుంది. సద్గురువును సందర్శిస్తారు. నూతన పరిచయాలు కొత్త అనుభూతిని కలిగిస్తాయి. దీర్ఘకాలంగా ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థిక పరిస్థితిలో హెచ్చుతగ్గులు ఉంటాయి. ఋణములు వసూలు అగును. రాజకీయ నాయకులు ప్రజా సేవా సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి వ్యాపారములలో ఇతరుల జోక్యం ఉంటుంది. పుణ్యక్షేత్రములు దర్శిస్తారు. దైవభక్తి పెరుగుతుంది. విదేశ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుంది.

**ఫిబ్రవరి :** అధికారంలో ఉన్న స్త్రీలతో విరోధం వస్తుంది. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నది. విదేశ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని పనులు మధ్యలో ఆగినప్పటికీ తిరిగి ప్రయత్నం చేసిన పూర్తి అగును. రోగులకు, వృద్ధులకు సేవ చేస్తారు. భార్యాభర్తల మధ్య మనఃస్పర్థలు ఎక్కువ అగును. ఉద్యోగులకు తాత్కాలిక అభివృద్ధి వస్తుంది. చెడ్డవారితో స్నేహం చేసి మంచి మిత్రులను దూరం చేసుకుంటారు. వ్యసనములపై ఆసక్తి కలుగుతుఇది. ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం పెరుగుతుంది. సొంత వ్యాపారం చేయాలనే ఆలోచన బలపడుతుంది. ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పు వస్తుంది.

**మార్చి :** ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. మొహమాటం వలన బంధువులకు ఆర్థికంగా సహాయ పడవలసి వస్తుంది. ప్రణాళికతో అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అకాల భోజనం, వెన్ను నొప్పి, తల తిరుగుట, అజీర్ణం వంటి వ్యాధులు బాధిస్తాయి. మధ్యవర్తుల సహాయంతో కొన్ని పనులు పూర్తి చేసుకుంటారు. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. సినిమారంగంలోని వారికి మంచి అవకాశములు వస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఋణముల నుండి విముక్తి లభిస్తుంది. తల్లిదండ్రుల కోరిక మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సద్గురువులను కలుసుకుంటారు. ఆశ్రమాలకు సహాయం చేస్తారు.

---

**ఆనంద ప్రద సంపద**

సంపత్తిః సంపదాధారా సర్వసంపత్ప్రదాయినీ నిత్యానందమయీ నిత్యాసచ్చిదానంద విగ్రహా

దీనార్తిభీతం భవతాపపీడితం ధనైర్విహీనంతవ పార్శ్వమాగతం

కృపానిధిత్వాన్మమలక్ష్మి సత్వరం ధనప్రదానాద్ధననాయకం కురు 21 సార్లు

శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ శ్రీర్లక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమ సర్వదా



Dr Eduguganti Padmaja Rani



# కన్యరాశి ఫలితములు

**ఉత్తర 2,3,4 పాదములు హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 14 - వ్యయం 11 | రాజపూజ్యం 02 - అవమానం 06 |

ఈ రాశివారికి గురువు సంవత్సరం ప్రారంభం నుండి మే 16 వరకు అష్టమ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు భాగ్యస్థానమందు సంచారము చేయును. అష్టమ గురు సంచారము వలన ధన నష్టము ప్రయాణములలో ఇబ్బందులు. వృత్తియందు మార్పు, అధికారుల భయం, సంతానమునకు అనారోగ్యములు. దురదృష్టము వెంటాడుతూ ఉంటుంది. మే 16 తరువాత నుండి గురువు భాగ్యస్థాన సంచారము వలన ఇష్టకార్యసిదిస్ధ, గృహలాభం, సంతానప్రాప్తి, వృత్తిలో అభివృద్ధి, ధనలాభం, సకల సౌభాగ్యసిద్ధి కలుగును. రాహువు ఉగాది నుండి 23.12.2012 వరకు తృతీయ మందు కేతువు భాగ్యస్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహావు ద్వితీయస్థానమందు కేతువు అష్టమస్థానమందు సంచారము. ఈ కారణము వలన ధనము కొరకు ఇబ్బందులు, ధననష్టములు, కుటుంబంలో గొడవలు, మనస్పర్థలు, అనవసరమైన వస్తువులు కొనుట, ఇచ్చిన ధనము తిరిగి రాకపోవుట, ప్రయాణముల వలన ధనం వృధా అగుట, విలువైన వస్తువులు దొంగలపాలగును. ఇతరుల గృహములలో నివశించుట, స్థానభ్రంశము రాజకీయ నాయకులు పదవులు కోల్పోవుట, ఇంటియజమాని దూరప్రాంతములో నివసించుట, కోర్టు వ్యవహారములు ఆందోళన కలిగించును, సువర్ణ వస్తువులు ప్రాప్తించును. సంవత్సర ప్రారంభం నుండి మే 15 వరకు కుటుంబ స్థానమందు, తదుపరి ఆగష్టు 4 వరకు జన్మస్థానమందు సంచరించి తిరిగి సంవత్సరాంతము వరకుకుటుంబ స్థానమందు సంచారములు చేయుట, శని కుటుంబ సంచార స్థానమందు భార్యాబిడ్డలకు దూరమగుట, ఆర్థిక ఇబ్బందులు, భోజన సౌఖ్యం తగ్గును. దగ్గర బంధువులతో విరోధములు, కఠినత్వంగా ప్రవర్తిస్తారు.



గతంలో నష్టపోయిన ధనం సంపాదిస్తారు. కొన్ని దీర్ఘ కాలిక సమస్యల నుండి బయపడతారు. ఆత్మీయులు దూరం అవుతారు.

**ఏప్రిల్ :** ఉద్యోగస్తులకు దూరప్రాంతములకు బదిలీ అయ్యే అవకాశం. దూరప్రాంతములకు ప్రయాణములు చేస్తారు. భార్యతో ఎడబాటు వస్తుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. పెద్దలు తండ్రి సమానులను కలుసుకొని వారినుండి ఆర్థిక సహాయమును పొందుతారు. కుటుంబ అవసరములకు తగీట ధనం అతికష్టం మీద లభిస్తుంది. బంధువుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లలు ఆర్థికంగా సహాయపడతారు. గృహం మారే అవకాశం ఉంటుంది. అన్నదమ్ముల కొరకు కొంత ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. గతంలో చేసిన పొరపాట్లకు ఇప్పుడు మూల్యం చెల్లించ వలసి వస్తుంది. స్థిరాస్తులు తాకట్టు పెట్టి ధనం పొందే సూచనలు ఉన్నాయి. రహస్య కార్యకలాపాలలో పాల్గొంటారు. రహస్యంగా ఉంచా లనుకున్న విషయాలు బయటపడి అల్లరిపాలగుదురు. పోటీలలో విజయం పొందుతారు.

**మే :** శుభకార్యములు జరుగును. ఉద్యోగులకు ప్రమోషన్‌తోపాటు ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. రాజకీయ నాయకులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వారికి ఆశించిన పదవి లభిస్తుంది. వ్యాపారులకు ఆదాయం పెరుగుతుంది. సినీ పరిశ్రమల వారికి, రచయితలకు గుర్తింపు వస్తుంది. ఉపవాసముల పేరుతో శరీరము కృశించుటకు ప్రయత్నం చేస్తారు. కోర్టు వ్యవహారములు వలన వృధా ప్రయాణముల వలన ధన నష్టము జరుగును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. అజీర్ణం, గర్భసంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులు బాధిస్తాయి. ఉపాధ్యాయులకు, లాయర్లకు పేరు ప్రతిష్టలు వస్తాయి. వాహనములు రిపేరు చేయిస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. అన్నదమ్ములకు సహాయ పడతారు.

**జూన్ :** ఉద్యోగస్తులకు పనిభారం పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఇంట్లో ఎవరో ఒకరికి అనారోగ్యం కలుగుట వలన ధనహానితోపాటు మానసిక అశాంతిని పొందుతారు. జ్యోతిష్యులను, గురువులను కలిస వారు చెప్పిన సలహాలు పాటిస్తారు. ఇన్సూరెన్స్‌లకు, చిట్‌ఫండ్స్‌కు చెల్లించవలసిన వాయిదాలు సకాలంలో చెల్లించలేరు. జీవనోపాధి కొరకు గ్రామాంతరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఉన్నత విద్యను అభ్యశించి ఉన్న నిరుద్యోగులకు విద్యాసంస్థలలో ఉద్యోగం వస్తుంది.



Dr Eduppuganti Padmaja Rani

శుభకార్యప్రయత్నాలు వాయిదా పడతాయి. కోర్టు వ్యవహారములు పెద్దల జోక్యంతో రాజీపడతాయి. క్రీడాకారులకు ఇతర రాష్ట్రములలో జరుగుతున్న పోటీలలో పాల్గొని తగిన గుర్తింపు పొందుతారు. పుణ్యక్షేత్రములు దర్శిస్తారు. ఉపాధ్యాయులు పదవిలో గుర్తింపు కీర్తి లభిస్తాయి.

**జూలై :** శాస్త్రవేత్తలకు ఉన్నత విద్యావంతులకు గుర్తింపు, వారి విద్యకు తగిన హోదా లభిస్తుంది. శుభ కార్యములు అతికష్టమైన ప్రయత్నంతోగాని పూర్తికావు. కోర్టువ్యవహారములు అనుకూలంగా ఉంటాయి. నూతన ప్రాంతములకు ప్రయాణం చేస్తారు. ఒక ఆధ్యాత్మిక కేంద్రంలో కొద్దిరోజులు బసచేస్తారు. చెడు అలవాట్లకు స్వస్తిచెప్పే ప్రయత్నం చేస్తారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. శరీరమునకు గాయములుగాని, వాహన ప్రమాదములుగాని, ఆపరేషన్లు వంటివి జరిగే అవకాశం ఉన్నది. వృత్తిలో తాత్కాలిక మార్పులు ఉంటాయి. అదనపు ఆదాయం లభిస్తుంది. పండితులను కలుసుకొని జీవితానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. దేవాలయాల అభివృద్ధికి కృషిచేస్తారు.

**ఆగస్టు :** వ్యక్తిగత గుర్తింపు పెరుగుతుంది. వృత్తిలో అధికారుల నుండి సహూద్యోగుల నుండి విమర్శలు ఎదుర్కోవలసి వస్తుంది. ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నవారు జాగ్రత్తగా వ్యవహరించాలి. గృహ నిర్మాణమునకు కావలసి ఋణం లభిస్తుంది. దేవాలయములు ఆధ్యాత్మిక కేంద్రములు సందర్శిస్తారు. ప్రాణాయామము, యోగావంటి విద్యలు నేర్చుకుంటారు. స్త్రీలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. శరీరమునకు గాయాలు లేదా ఆపరేషన్లు వంటివి జరుగును. వైద్యవృత్తిలో ఉన్నవారికి ఉన్నత విద్యావకాశములు వస్తాయి. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు తక్కువ వేతనంతో ఉద్యోగం లభిస్తుంది. విద్యార్థులు ఎక్కువ కష్టపడవలసి వస్తుంది. వ్యాపారస్తులు తమ అవసరాలకు అదనపు సిబ్బందిని నియమించుకుంటారు.

**సెప్టెంబర్ :** వృత్తి వ్యాపారములలో మార్పు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇష్టంలేని చోటుకు బదిలీ జరుగ వచ్చును. విద్యార్థులు ఉన్నత విద్యకొరకు దూరప్రాంతములకు వెళ్లే అవకాశం ఉన్నది. పిల్లల విద్యకొరకు కావలసిన కంప్యూటర్లు, పుస్తకాలు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం వారికి చెల్లించ వలసిన పన్నులు చెల్లిస్తారు. తండ్రిగారి ఆరోగ్యం కొరకు వైద్యులను సంప్రదిస్తారు. తండ్రి తరుపు నుండి విలువైన వస్తువులు కానుకగా లభిస్తాయి. స్త్రీలనుండి అన్ని విధాల సహాయ సహకారములు లభిస్తాయి. వారసత్వంగా



పెద్దలనుండి ఆస్తుల గురించి రక్తసంబంధీకులతో గొడవలు పడవలసి వస్తుంది. చెడ్డవారి చెప్పుడు మాటలు విని అయిన వాళ్లను దూరం చేసుకుంటారు. ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వస్తుంది.

**అక్టోబర్ :** విద్యార్థులు, నిరుద్యోగులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం కలుగును. వారసత్వంగా రావసిన ఆస్తులు వస్తాయి. గుప్త ధనం లభిస్తుంది. కుటుంబ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. బంధువులతో విరోధములు కలుగును. బంధవులు దూషణకు గురి అవుతారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. పొదుపు చేసిన ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. కోర్టు సమస్యలు ఎక్కువ అవుతాయి. న్యాయవాదులకు ఫీజు చెల్లిస్తారు. జ్యోతిష్యులను, గురువులను కలుసుకొని వారి సూచనలు పాటిస్తారు. చర్మ, అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది.

**నవంబర్ :** శక్తికి మించిన కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. స్థిరాస్తుల అభివృద్ధికి కృషి చేస్తారు. బంధుమిత్రులతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. కుటుంబంలో అశాంతి వాతావరణం ఏర్పడును. సంతాన అభివృద్ధికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్య, న్యాయవాదవృత్తిలో ఉన్నవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కోర్టు విషయాలలో వాయిదా కోరడం మంచిది. శుభకార్య ప్రయత్నాలు ఏదోకారణం వలన వాయిదా పడతాయి. కళాకారులకు ఆధ్యాత్మిక రంగంలో వారికి అభివృద్ధి కలుగును. బంధువుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. మీ ఆత్మీయులలో ఒకరికి ఆరోగ్య రీత్యా ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు కొద్దిపాటి వేతనంతో ఉపాధి అవకాశములు కలుగుతాయి.

**డిశంబర్ :** నిరుద్యోగులకు ఉన్నత విద్య కొరకునే వారికి విదేశీ అవకాశములు వస్తాయి. దూరంలో ఉన్న ఒక ప్రముఖ పుణ్యక్షేత్రమును సందర్శిస్తారు. ఆధ్యాత్మిక బోధనలు వింటారు. గురువులు చెప్పిన విధంగా నడుచుకుంటారు. జీవితంలో ఒక గొప్పమార్పుకు నాంది పలుకుతారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యములు వంటివి జరుగుతాయి. మేధావులకు విద్యావంతులకు, జ్యోతిష్యులకు, ఉపాధ్యాయులకు గుర్తింతోబాటు గౌరవం ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగుల ఉద్యోగ అభివృద్ధి కొరకు



Dr. Edupuganti Padmaja Rani

కొన్ని కోర్సులు నేర్చుకుంటారు. పోటీపరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం పొందుతారు. విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్ వస్తుంది. వారసత్వం రావలసిన స్థిరాస్తులు వస్తాయి, భార్యాభర్తల మధ్య సఖ్యత కుదురుతుంది.

**జనవరి :** కుటుంబ విషయాలలో అనవసర వ్యక్తుల జోక్యం ఎక్కువ అవుతుంది. పెద్దపెద్ద విదేశీ సంస్థలలో ఉద్యోగం వస్తుంది. స్థిరాస్తులు కొనుటకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటారు. విద్యార్థులు విద్యలో మంచి ప్రతిభ చూపిస్తారు. స్త్రీలతో స్నేహం ఏర్పడుతుంది. క్రమమార్గముల ద్వారా ఆదాయం ఏర్పడుతుంది. పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. గర్భవతిగా ఉన్న స్త్రీలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. చెడువార్తలు వినవలసి వస్తుంది. జీవిత భాగస్వామికి గుర్తింపు వస్తుంది. చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి. బంధువుల రాకపోకల వలన ఖర్చులు ఎక్కువ అవుతాయి.

**ఫిబ్రవరి :** ధనమునకు ఇబ్బంది ఏర్పడును. అనవసర వస్తువులు కొంటారు. గృహంలో దొంగతనములు జరుగును. సేవకుల వలన ఇబ్బందులు కలుగును. బంధువులతో గొడవలు చికాకులు ఎక్కువ అగును. స్థానభ్రంశము, దూరప్రాంతములయందు నివశించవలసి వచ్చును. ఋణ బాధల నుండి వత్తిడి ఉంటుంది, పోటీలలో అపజయం, పేరు ప్రతిష్టలకు భంగం కలుగును. ఉద్యోగస్థులకు రావలసిన ప్రమోషన్లు ఆగిపోవును. ముఖ్యమైన విషయాలలో అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవడం మంచిది. కోర్టు వ్యవహారములు వాయిదా కోరడం మంచిది, ఇతరులకిచ్చిన మాట తప్పు వలసి ఉంటుంది.

**మార్చి :** దూరప్రాంతంలో ఉన్న మిత్రుల సహకారంతో కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దమొత్తంలో ధనం చేతికి అందు తుంది. కుటుంబానికి దూరంగా ఉండవలసి వస్తుంది, కుటుంబ విషయంలో ఇతరుల జోక్యం ఎక్కువ అవుతుంది. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు పోటీపరీక్షలలో విజయం పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల నుండి వ్యతిరేకత ఉంటుంది. స్త్రీలతో శతృత్వం వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. చర్మ, అజీర్ణసంబంధ వ్యాధులు బాధిస్తాయి.





# తులారాశి ఫలితములు

**చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 112 – వ్యయం 14 | రాజపూజ్యం 05 – అవమానం 06 |

ఈ రాశి వారికి ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు సప్తమ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు అష్టమ స్థానమందు సంచారము చేయును. గురు సప్తమ స్థాన సంచారము వలన శుభకార్యములు, పుత్ర ప్రాప్తి, వ్యవహారములలో జయం. వృత్తియందు అభివృద్ధి. గురు అష్టమ స్థాన సంచారము వలన ధన నష్టము, ప్రయాణములలో ఇబ్బందులు, వృత్తిలో ఆకస్మిక మార్పులు, అధికారుల వలన భయము, ధన లోపము, సంతానమునకు అనారోగ్యములు వంటి కష్టములు కలుగును. 15.05.2012 వరకు శని జన్మ స్థానమందు తదుపరి 03.08.2012 వరకు వ్యయ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు తిరిగి జన్మ స్థానమందు సంచారము చేయును. ఈ కారణంగా ఈ రాశివారు గృహ నిర్మాణము చేయుట, ఋణము చేయవలసి వచ్చును. ప్రభుత్వ ఉద్యోగులకు బదలీలు వంటివి జరుగును. తల్లి ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. అక్రమంగా ధనం సంపాదించే వారికి ఆదాయపు పన్ను శాఖవారి నుండి ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. వ్యాపారంలో నష్టములు, నమ్మకద్రోహం వంటివి దరుగును. కావున ఈ రాశివారు ప్రతినెల మాసశివరాత్రి రోజు శివుని అభిషేకం, శనిగ్రహమునకు తైలాభిషేకం వంటివి జరిపించుకున్నచో చెడు ఫలితముల నుండి తప్పించుకొనవచ్చును.

23.12.2012 వరకు రాహువు ద్వితీయ స్థానమందు కేతువు అష్టమ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు జన్మస్థానమందు కేతువు సప్తమందు సంచారము చేయును. ద్వితీయ స్థాన రాహు సంచారము వలన ధనము కొరకు



Dr Edupuganti Padmaja Rani

ఇబ్బందులు, కుటుంబ సభ్యులతో తగవులు, మనఃస్పర్థలు. ఇంటిలో దొంగతనములు వంటివి జరుగును. భార్యాభర్తల మధ్య ఎడబాటు, తగవులు వచ్చును. రాహువు జన్మస్థాన సంచారము వలన అనారోగ్యములు, వాహన ప్రమాదములు వంటివి జరుగును. విదేశ ప్రయాణములు అన్యమతస్తుల నుండి సహకారం లభిస్తుంది.

**ఏప్రిల్ :** దూరప్రాంతములలో ఉపాధి కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో అభివృద్ధి వస్తుంది. వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. కుటుంబంలో పెద్దవయస్సులో ఉన్న స్త్రీలు అనారోగ్యమునకు గురి అగుదురు. వ్యాపారస్తులలో విభేదములు. న్యావాదులను సంప్రదిస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ నాయకులకు పదవి లభిస్తుంది. విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులలో చేరుటకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. కంప్యూటర్ రంగంలోని వారికి విదేశ అవకాశములు వస్తాయి. ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి అభివృద్ధి ఉంటుంది. ఉన్నతవిద్యా సంకల్పము నెరవేరుతుంది. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వాహనములు రిపేరుకు వస్తాయి. స్త్రీలకు ఆదాయం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. కుటుంబంలో కొందరి ప్రవర్తన అసహనమునకు గురి అవుతుంది. కళాకారులకు గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుంది.

**మే :** ఆకస్మిక ధన లాభం కలుగును. చిట్‌ఫండ్స్, ఇన్సూరెన్స్ ద్వారా ధనం లభిస్తుంది. స్త్రీలు సహకరిస్తారు. రాజకీయ నాయకులకు పదవి లభిస్తుంది. అనాథ ఆశ్రమాలు, సేవా సంస్థలు నిర్వహించేవారికి పెద్ద మొత్తంలో విరాళములు వస్తాయి. కళాకారులకు, సినిమారంగంలోని వారికి గుర్తింపు వస్తుంది. వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. విదేశంలో విద్య, ఉద్యోగం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పెద్దకు అనారోగ్యము కలుగుతుంది. కుటుంబంలో స్త్రీల మధ్య విరోధములు, మానసిక అశాంతిని కలుగచేస్తాయి. వృత్తిలో అభివృద్ధి వస్తుంది. సంతానంలో ఒకరికి గుర్తింపు వస్తుంది. సంతానం కోరుకునే దంపతుల కలలు నిజం అవుతాయి. అధికారులను కలుసుకుంటారు.



**జూన్ :** విద్యార్థులకు చదువుపై శ్రద్ధ తగ్గి బద్ధకం పెరుగుతుంది. ఉద్యోగస్తులకు అధికారులకు మధ్య భేదాభిప్రాయములు కలుగును. ఋణ సమస్యల నుండి కొంత ఊరట లభిస్తుంది. నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. ఉన్నత విద్యాభ్యాస సంకల్పం నెరవేరుతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. కంప్యూటర్ రంగంలోని వారికి నూతన అవకాశములు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలకు సిద్ధంగా ఉండాలి. భార్యాభర్తల మధ్య అవగాహనా లోపం ఏర్పడును. కుటుంబ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారమునకు వస్తారు. పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు. పరుష పదజాలంతో బంధువులను నిందిస్తారు.

**జూలై :** పరిష్కారం అయ్యాయి అనుకున్న కుటుంబ సమస్యలు తిరిగి మొదటికి వస్తాయి. కుటుంబ వ్యవహారములలో ఇతరుల జోక్యం ఇబ్బందిని కలుగజేస్తుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్నవారిని కలుసుకుంటారు. భార్యకు వైద్యం చేయిస్తారు. నిందలు, నేరారోపణలు వంటివి ఎదుర్కొనవలసి వస్తుంది. స్థిరాస్థులపై పెట్టుబడులు పెడతారు. గృహ నిర్మాణ పనులకు అనుకూలంగా ఉంటుంది. గృహ నిర్మాణమునకు ఋణ ప్రయత్నము ఫలిస్తుంది. మీ కుటుంబంలో ఒకరికి గుర్తింపు, గౌరవం లభిస్తుంది. అదనపు ఆదాయం కొరకు ప్రయత్నం చేస్తారు. సహ ఉద్యోగుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. వ్యాపారం నిరాశగా సాగుతుంది. ఆదాయంకన్నా ఖర్చులు ఎక్కువ అగును.

**ఆగష్టు :** విద్యార్థులు, ఉద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం ఆశించేవారి కోరికలు నెరవేరును. అనారోగ్య కారణము వలన భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. వచ్చిన ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోక పోవుట వలన అదనపు ఆదాయం కొరకు ప్రయత్నం చేయవలసి వస్తుంది. వాహనములు రిపేరు చేయించవలసి వస్తుంది. స్థాన చలనం జరుగును. ఉద్యోగ మార్పులకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. విదేశ అవకాశములు వస్తాయి. కళాకారులు తమ నైపుణ్యమును పెంచుకొనుటకు ప్రయత్నం చేస్తారు. అన్యాయాలను, అక్రమాలను



Dr Edupuganti Padmaja Rani

ఎదిరిస్తారు. కోర్టు వ్యవహారములు వాయిదా వేసుకొనుట మంచిది. అనవసరంగా అపనిందలు పడవలసి వస్తుంది. ఇతరులను దూషిస్తారు.

**సెప్టెంబర్ :** అవివాహితులకు వివాహ యోగ్యం కలుగును. ఉద్యోగ బాధ్యతలు పెరుగుట వలన అధిక శ్రమకు గురి అగుదురు. గృహ నిర్మాణ పనులు వాయిదా పడును. నిద్రలేమి, అకాల భోజనము వలన అనారోగ్యము ఏర్పడును. మీరు ఒక మెట్టు ఎక్కితే, రెండు మెట్లు క్రిందికి దింపే ప్రయత్నాలు జరుగుతాయి. కొత్త వ్యక్తులతో ఆచితూచి ప్రవర్తించండి. కుటుంబ పెద్దల ఆరోగ్యం గురించి జాగ్రత్త పడండి. పరోపకారం చేయాలనే ఉద్దేశం ఉంటుందిగాని పరిస్థితి అనుకూలించక చేయలేకపోతారు. అనవరస భయాందోళనలకు గురి అగుదురు. నూతనంగా పరిచయం అయిన స్త్రీతో జాగ్రత్తగా ఉండండి. విందు వినోదములు బహుమతుల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు. అధికారులతో విభేదిస్తారు. స్థాన చలనం జరుగును.

**అక్టోబర్ :** ఆకస్మిక ధన లాభం. గుప్త ధనం లభిస్తుంది. ఇన్స్యూరెన్సుల ద్వారా ధనం చేతికి అందుతుంది. భాగస్థులు శత్రువులతో చేరి మీ పతనం కొరకు మంతనాలు చేస్తారు. కుటుంబ వ్యవహారములలో ఇతరులు జోక్యం చేసుకుంటారు. జీవిత భాగస్వామి ప్రవర్తనలో మార్పు వస్తుంది. మత్తు పదార్థములపై, వ్యసనములపై ఆసక్తి పెరుగుతుంది. బంధువులను పరుష పదజాలంతో నిందిస్తారు. చర్మ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. నూతన వ్యాపారములు ప్రారంభించాలనే ఆలోచన ధనం సరిపోక వాయిదా పడతాయి. సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. లాభం ఆశించకుండా చేయు కార్యక్రమాలు కలసివస్తాయి. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. పూజ్యులైన గురువులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కేంద్రాలను దర్శిస్తారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు అతికష్టం మీద చెల్లిస్తారు.

**నవంబర్ :** రావలసిన ధనం చేతికి వస్తుంది. స్థిరాస్థులపైన, భూములపైన ఆదాయం లభిస్తుంది. మీ ఆప్త మిత్రునికి ప్రమాదం జరుగుతుంది. న్యాయవాదులు ప్రత్యర్థులకన్నా ముందుంటారు. కుటుంబ పెద్దకు అనారోగ్య సూచనలు ఉన్నాయి. రహస్యంగా స్త్రీల కొరకు ధనం ఖర్చు చేస్తారు. రాజకీయ నాయకులకు చేదు అనుభవాలు ఎదురగును.



కొన్ని బంధాలు త్రెంచుకోవాలన్నా వదలవు. ఇతరులకు మీరు ఇచ్చిన చెక్కుల కొరకు తగిన ధనం బ్యాంకులో ఉండేవిధంగా జాగ్రత్త పడండి. పార్టీలకు దూరంగా ఉండే ప్రయత్నం చెయ్యండి. సమాజంలో పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లుతుంది. పరుష పదజాలంతో ఇతరులను నిందిస్తారు.

**డిశంబర్ :** క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. సాంకేతిక విద్యారంగంలో ఉన్న వారికి నూతన ఉద్యోగ అవకాశములు వస్తాయి. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. విద్యార్థుల ఉన్నతవిద్యకు బ్యాంకుల నుండి ఋణం లభిస్తుంది. విదేశ వ్యవహారములు కలిసి వస్తాయి. సినిమా, కళారంగములోని వారికి గుర్తింపు, నూతన అవకాశములు వస్తాయి. సమాజసేవలో పాల్గొంటారు. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. గృహ అలంకరణకు విలువైన వస్తువులు కొంటారు. స్త్రీలకు నూతన వస్త్ర సువర్ణ ఆభరణములు ఏర్పరచుకుంటారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారమునకు వస్తారు. రహస్య సమావేశంలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారములలో అదనపు ఆదాయం లభిస్తుంది. చర్మ, అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి.

**జనవరి :** కంప్యూటర్ రంగంలో ఉద్యోగస్తులకు మంచి అవకాశములు వస్తాయి. బహుమతి రూపంలో విలువైన వస్తువులు కానుకగా వస్తాయి. గుప్త సంపద లభిస్తుంది. ఇన్సూరెన్స్‌లు, చిట్‌ఫండ్స్ ద్వారా ధనం లభిస్తుంది. విద్యార్థులు ఉన్నతవిద్య కొరకు దూర ప్రాంతములకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థులు కొనే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. విందు, వినోదములలో పాల్గొంటారు. గుప్త రోగములు బయటపడతాయి. కంప్యూటర్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగంలోని వారికి వేతనములు పెరుగుతాయి. రహస్యంగా ఉంచు కునే విషయాలు పదిమందికి తెలిసి అల్లరిపాలు అగుదురు. భార్యాభర్తల మధ్య విభేదములు వస్తాయి.

**ఫిబ్రవరి :** భార్యతో విభేదములు. మిత్రులతో విరోధములు, శత్రువుల వలన ధన నష్టము. వాహనముల వలన ప్రమాదములు. రాజకీయ నాయకులకు, సినీ ఆర్టిస్టులకు నూతన అవకాశములు, పేరు ప్రతిష్టలు పెరుగును. వీటితోపాటు కొన్ని నిందలు



Dr. Eduppuganti Padmaja Rani

భరించవలసి ఉంటుంది. పీడకలలు వస్తాయి. ప్రేమ వ్యవహారములకు అవరోధములు, గృహంలో సుఖము లేకపోవుట, అకాల భోజనము, ప్రయాణముల యందు విఘ్నం, నిద్రపట్టక పోవుట. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశములు వస్తాయి. రహస్య సమాలోచనలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులపై పని వత్తిడి ఎక్కువగా ఉంటుంది. కళాకారులు తమ నైపుణ్యమును పెంచుకుంటారు. విద్యార్థులు అదనపు కోర్సులు నేర్చుకుంటారు. స్త్రీలు ప్రేమ పేరుతో మోసపోయే అవకాశం ఉన్నది.

**మార్చి :** ఉద్యోగస్తులకు తాత్కాలిక అభివృద్ధి వస్తుంది. రాజకీయ నాయకులు ప్రత్యర్థుల నుండి పోటీని ఎదుర్కొన వలసి వస్తుంది. వారిపై అవినీతి ఆరోపణలు వస్తాయి. దైవసంబంధ కార్యక్రమాలలో పాల్గొంటారు. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. నూతన వృత్తి కొరకు అన్వేషించేవారి ఆశలు నెరవేరును. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యములలో పాల్గొంటారు. అవివాహితులకు వివాహం నిశ్చయమగును. విద్యావంతురాలైన స్త్రీతో పరిచయం కలుగును. చెవిపోటు, అజీర్ణ, చర్మ సంబంధ వ్యాధులు పీడిస్తాయి. నూతన వ్యాపార ప్రారంభం గురించి కావలసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారములయందు మార్పులు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**దంపతుల అనురాగానికి**

శ్రీరామచంద్రః శ్రితపారిజాతః సమస్తకళ్యాణ గుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకః నిరంతరం మంగళమాతనోతు
హేగౌరీ శంకరార్ధాంగి యథాత్వం శంకరప్రియే
తథా మాం కురు కళ్యాణి కాంత కాంతాం సుదుర్లభాం 1108 సార్లు

దంపతి స్నేహ నిరతా దాంపత్య సుఖదాయినీ
దాంపత్య భోగభవనా దాంపత్యాహ్లాద కారిణీ
క్షణమథ జగదంబ మంచకేస్మిన్
మృదుతర తూలికయా విరాజమానే
అభిరమసి ముదాశివేన సార్థం
సుఖశయనం కురు తత్రమాంస్మరంతీ 1108





# వృశ్చికరాశి ఫలితములు

**విశాఖ 4వ పాదము అనూరాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 02 - వ్యయం 08 | రాజపూజ్యం 01 - అవమానం 02 |

ఈ రాశి వారికి ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు షష్ట స్థానమున తదుపరి సంవత్సరాంతము వరకు సప్తమ స్థానమందు సంచరించును. గురువు షష్ట స్థాన సంచారము వలన శత్రువులపై విజయం, ఋణముల నుండి విముక్తి. అనారోగ్య సమస్యలు. బంధు విరోధములు కలుగును. గురువు సప్తమ స్థాన సంచారము వలన వివాహ ప్రయత్నములు ఫలించును. సంతాన లాభం. ప్రేమికులు దంపతులుగా మారుట. విద్యార్థులు ఉన్నతవిద్య కొరకు విదేశములు వెళ్ళుట వంటి ఫలితములు కలుగును.

ఉగాది నుండి 15.05.2012 వరకు శని వ్యయ స్థానమందు తదుపరి 03.08.2012 వరకు లాభ స్థానమందు సంచారము చేయును. శని వ్యయ స్థాన సంచారము వలన అధిక ఖర్చులు, ఋణములు చేయుట, గృహ నిర్మాణము చేయుట. వ్యాపార అభివృద్ధి చేయుదురు. వృత్తియందు మార్పులు. ఉద్యోగులకు కష్టమునకు తగిన ప్రతిఫలము లేకపోవుట. విద్యార్థులు ఉన్నతవిద్య కొరకు దూర ప్రాంతములకు వెళ్ళే ప్రయత్నములు ఫలిస్తాయి. స్థిరాస్థులు ఏర్పడును. 23.12.2012 వరకు రాహువు జన్మస్థానమందు కేతువు సప్తమ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు వ్యయమందు కేతువు షష్టమ స్థానమందు సంచారము చేయును. జన్మస్థానములో రాహువు ప్రభావం వలన అనారోగ్యము, వాహనముల వలన ప్రమాదములు, చెడు వార్తలు వినుట, ఆసుపత్రిలో ఉన్న బంధువులను కలుసుకొనుట, మానసిక అశాంతి, బంధుమిత్రులతో గొడవలు జరుగును. వ్యయస్థానంలో రాహు



Dr. Edupuganti Padmaja Rani

సంచారము వలన ఖర్చులు అధికంగా అగును. ఆర్థికంగా నష్టములు స్థాన చలనములు. వ్యసనములపై కోరికలు కలుగును. షష్టమ స్థానములో కేతు సంచారము వలన తీర్థయాత్రలు చేయుట, రోగ విముక్తి, నూతన వస్తువుల సేకరణ. అన్నిరంగములలో విజయం కలుగును.

**ఏప్రిల్ :** స్వయంకృషితో వృత్తి, వ్యాపారముల అభివృద్ధికి కృషి చేస్తారు. సాంకేతిక విజ్ఞాన రంగంలోని వారికి మంచి అవకాశములు వస్తాయి. పోలీస్, రక్షణ రంగంలో ఉన్న వారు బాధ్యతాయుతంగా మెలగవలసి ఉంటుంది. గృహ నిర్మాణమునకు కావలసిన ఋణము మంజూరు అగును. మీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వస్తుంది. బంధువులతో కలహము, వేళను అతిక్రమించి భోజనం వలన అజీర్ణ సంబంధ వ్యాధులు, కుటుంబంలో స్త్రీల మధ్య కలహముల వలన మనశ్శాంతి లేకపోవుట. ద్వితీయార్థంలో ఆర్థిక పరిస్థితులు చక్కబడతాయి. విద్యార్థులు పరీక్షలలో బాగా రాణిస్తారు. కొందరు వ్యక్తులు మీ వ్యక్తిగత సమస్యలలో కలుగజేసుకొని చికాకు కలిగిస్తారు. పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధిస్తారు. చెడు వ్యసనములపై కోరిక కలుగుతుంది. ఏలినాటి శని ప్రభావం వలన అనారోగ్య సమస్యలు, అధిక ఖర్చులు ఉంటాయి. భార్యాభర్తల మధ్య ఎడబాడు వస్తుంది. ప్రేమికులు అపార్థముల వలన దూరమగుదురు. స్త్రీలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడాలి.

**మే :** నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం ఆశించేవారి కోరిక నెరవేరుతుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. వ్యక్తిగత హోదా, ప్రతిష్ట పెరుగుతాయి. పోలీస్, రక్షణ శాఖలలో ఉన్న వారు సాహసంతో కష్టపడి పనిచేయవలసి వస్తుంది. అనవసరపు ప్రయాణములు చేయుదురు. అయినారి ద్వారా నిందలు ఎదుర్కొనవలసి వస్తుంది. గురువులను దర్శించుకుంటారు. ఇష్టంలేకపోయిన చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయవలసి వస్తుంది. గతంలో చేసిన తప్పులకు మూల్యం చెల్లించవలసి వస్తుంది. గృహ నిర్మాణం చేస్తారు. గృహ అవసరాలకు కాలవసిన విలువైన వస్తువులు కొంటారు. నిరుద్యోగులకు దూర ప్రాంతంలో ఉద్యోగం వస్తుంది. భార్యకు అనారోగ్యం కలుగును. అన్య స్త్రీలతో పరిచయం కలుగును.



**జూన్ :** స్థిరాస్థుల విలువ పెరుగుట వలన వాటిపై ఆదాయం పెరుగుతుంది. గతంలో మీరు బంధువులకు ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. అన్నదమ్ముల నుండి సహాయ సహకారములు లభిస్తాయి. భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. పూర్వ పరిచయం లేని ఒక స్త్రీ మీ జీవితంలో ప్రవేశిస్తుంది. వృత్తిలో హోదా, గౌరవం పెరుగుతుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. విద్యార్థులు విదేశంలో ఉన్నతవిద్య కొరకు వెళ్తారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం.

**జూలై :** భాగస్వాముల మధ్య విభేదములు ఎక్కువ అవుతాయి. ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వస్తుంది. రాజకీయ నాయకులతో పరిచయం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశములు వస్తాయి. స్థిరాస్థులు కొనుటకు ప్రయత్నం చేస్తారు. భార్యాభర్తల మధ్య అవగాహనా లోపం, నూతన విద్యలు నేర్చుకుంటారు. గుప్త రోగములు బయటపడతాయి. సహ ఉద్యోగుల నుండి పోటీ ఎదుర్కొంటారు. అధికారులతో విరోధం ఏర్పడుతుంది. కాంట్రాక్టు పనుల వలన లాభం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. అధికారంలో ఉన్న స్త్రీలు సహకరిస్తారు. స్త్రీలకు ఉద్యోగ అవకాశములు వస్తాయి.

**ఆగష్టు :** స్థానచలనం కలిగే అవకాశం ఉన్నది. మీకు సంబంధంలేని విషయాలకు ప్రాధాన్యం ఇస్తారు. కోపాన్ని తగ్గించుకునే ప్రయత్నం చెయ్యండి. పేరు ప్రతిష్టలకు భంగం కలిగే సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం విషయంలో వైద్యుడ్ని సంప్రదించవలసి వస్తుంది. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. వృత్తి, వ్యాపారములయందు అదనపు ఆదాయం లభిస్తుంది. దైవభక్తి పెరుగుతుంది. ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. స్థిరాస్థులపై ఆదాయం పెరుగుతుంది. భాగస్తుల నుండి రావలసిన ధనం వస్తుంది. స్థిరాస్థులు కొనే ప్రయత్నం చేస్తారు.

**సెప్టెంబర్ :** ఋణముల నుండి విముక్తి లభిస్తుంది. స్థిరాస్థులు కొంటారు. గృహ నిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారం అగును. బాధ్యతలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు హోదా పెరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశములు వస్తాయి. ప్రభుత్వ



Dr Edupuganti Padmaja Rani

ఉద్యోగం ఆశించేవారి కలలు నిజం అవుతాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగును. మీకు ఇష్టం లేకపోయినప్పటికీ బంధువులకి ధన సహాయం చేస్తారు. ఉద్యోగస్తులకు స్థాన చలనం, పదవీ భంగం వంటివి కలుగును. వ్యసనములపై ఆసక్తి కలుగును. చెడ్డవారితో స్నేహం చేస్తారు.

**అక్టోబర్ :** క్రీడాకారులకు మంచి గుర్తింపు వస్తుంది. పోటీలలో విజయం సాధిస్తారు. పోలీసు, రక్షణ శాఖలలో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసంతో కూడిన పనులు చేస్తారు. శరీరమునకు గాయములు, ఆపరేషన్లు వంటివి జరుగును. మత్తు పదార్థములు వంటివి సేవించి అనవసరపు గొడవలలో కలుగ చేసుకుంటారు. వాహనములు రిపేరు చేయిస్తారు. గృహ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. స్థాన చలనం కలుగును. జీవిత భాగస్వామికి ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. ఆరోగ్యం గురించి వైద్యులను సంప్రదిస్తారు. విద్యార్థులు విద్య కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది.

**నవంబర్ :** అనవసర ఆవేశములకు, కోపానికి గురి అవుతారు. మీ ఆత్మీయులలో ఒకరు ప్రమాదమునకు గురి అగుదురు. భూమికి సంబంధించిన వివాదములు వస్తాయి. స్నేహితులతో మనఃస్పర్థలు వస్తాయి. శరీరం గాయములకు గురి అవుతుంది. ఆపరేషన్లు వంటివి జరుగవచ్చును. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన ధనం చెల్లిస్తారు. స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు. గృహ అవసరములకు కావలసి వస్తువులు సమకూర్చు కుంటారు. అన్నదమ్ములకు ఆర్థికంగా సహాయం చేస్తారు. జీవిత భాగస్వామికి ఆదాయం పెరుగుతుంది. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. చెడ్డవారి సహవాసం చేస్తారు. సాహసకృత్యాలలో పాల్గొంటారు.

**డిశంబర్ :** ధన ఆదాయం ఆనందకరంగా ఉంటుంది. పాతబాకీలు రద్దు చేయబడతాయి. విద్యార్థులకు కొంత నిరుత్సాహ పడవలసి వస్తుంది. అగ్రిమెంట్లు సంతకాలు చేయునప్పుడు జాగ్రత్త వహించండి. ప్రమాదకరమైన ఇబ్బందులు ఎదురవవచ్చు. స్థల మార్పిడి జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు శ్రమ వత్తిడి అధికం అవుతుంది. కళత్రంతో విభేదములు ఎక్కువ అవుతాయి. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. పరుష పదజాలంతో బంధువులను దూషిస్తారు. బంధువులు



దూరం అవుతారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. భూములపై ఆదాయం లభిస్తుంది. స్త్రీల కొరకు వ్యసనముల కొరకు ధనం ఖర్చు చేస్తారు. రహస్య కార్యకలాపాలలో పాల్గొంటారు. గుప్త రోగములు బయటపడతాయి. కోర్టు సమస్యలు వాయిదా పడతాయి.

**జనవరి :** నూతన వస్త్ర వాహనములు ఏర్పడతాయి. భార్యతో ఉన్న విభేదములు పరిష్కారం అవుతాయి. వివాహ సంబంధాలు నిశ్చయం అగును. ఆకస్మిక ధన లాభం. చిట్ ఫండ్స్, ఇన్సూరెన్సుల ద్వారా ధనం వస్తుంది. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వ అధికారుల సహకారం లభిస్తుంది. కుటుంబ గౌరవం పెరుగుతుంది. నిరుద్యోగులు, చిరుద్యోగులకు నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. నూతన స్త్రీలతో పరిచయం కలుగుతుంది. విదేశ ప్రయాణములు లేక దూర ప్రాంతములకు ప్రయాణం చేస్తారు. విందు, వినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది.

**ఫిబ్రవరి :** బంధు మిత్రులను కలుసుకుంటారు. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. బందు మిత్రుల నుండి అన్నివిధాలా ప్రోత్సాహం, సహకారం లభిస్తుంది. దగ్గరి బంధువుల వివాహ బాధ్యత మీమీద పడుతుంది. స్థిరాస్థులు సమకూర్చుకుంటారు. మాతృవర్గం వారితో విరోధం వస్తుంది. జీవిత భాగస్వామికి మంచి ఉద్యోగం లభిస్తుంది. స్థలమార్పు జరుగుతుంది. గతంలో చేసిన పొరపాట్లకు పరిహారం చెల్లించవలసి వస్తుంది. ప్రేమికల మధ్య ఉన్న మనఃస్పర్థలు తొలగిపోవును. కళాకారులకు, క్రీడాకారులకు విదేశ అవకాశములు వస్తాయి. స్త్రీలకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. గురువుల ఆశీస్సులు లభిస్తాయి.

**మార్చి :** వివాహ వేడుకలలో పాల్గొంటారు. గృహ అవసరాలకు విలువైన వస్తువులు కొంటారు. స్థిరాస్థులు అభివృద్ధి పరుస్తారు. అనవసర వ్యక్తులకు సహాయ పడతారు. వృత్తిలో నిందలు వస్తాయి. రహస్య సమావేశాలు జరుపుతారు. అధికారంలో ఉన్న స్త్రీలు సహాయపడతారు. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. బంధువుల వివాహమునకు ఆర్థిక సహాయం చేయవలసి వస్తుంది. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశ ప్రయాణ ప్రయత్నములు నెరవేరును. ఆకస్మిక లాభం కలుగును.



Dr. Edupuganti Padmaja Rani



# ధనుస్సురాశి ఫలితములు

**మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1 పాదము**

**మీ పేరులో మొదటి అక్షరము యే, యో, బా, బి, భూ, ధా, భా, డ, బే అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| ఆదాయం 05 - వ్యయం 14 | రాజపూజ్యం 04 - అవమానం 02 |
|---|---|

ఈ రాశి వారికి ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు పంచమ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు షష్ఠమ స్థానమందు సంచరించును. గురువు పంచమ స్థాన సంచారము వలన సంతాన ప్రాప్తి. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగును. పిల్లలకు ఉద్యోగ అవకాశములు, గృహంలో శుభకార్యములు జరుగును. ఆరోగ్యం బాగుపడుతుంది. మనస్సులో ఉన్న ఆలోచనలు అమలు పరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అగును. షష్ఠమ స్థాన సంచారము వలన బంధువులతో విరోధం. తలచిన కార్యములకు ఆటంకములు కలుగును. 15.05.2012 వరకు శని లాభ స్థానమందు తదుపరి 03.08.2012 వరకు రాజ్య స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు లాభ స్థానమందు సంచరించును. శని లాభ స్థానమందు సంచారము వలన అన్నదమ్ములు సహకరించుట, కుటుంబ ఆదాయం పెరుగును. ఉద్యోగంలో అభివృద్ధి, రాజకీయ రంగంలో ఉన్నవారికి ప్రజలలో గుర్తింపు, గౌరవం కలుగును. శని దశమ స్థానమందు సంచార సమయంలో ఉద్యోగంలో మార్పులు, అధికారుల నుండి సహకారం లేకపోవడం వంటివి జరుగును.

రాహువు 23.12.2012 వరకు వ్యయ స్థానమందు, కేతువు షష్ఠమ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు రాహువు లాభ స్థానమందు, కేతువు పంచమ స్థానమందు సంచరించును. కేతువు వ్యయ స్థాన సంచారము వలన వృధా ఖర్చులు ఎక్కువ అగును. స్థాన చలనము, ధన నష్టము జరుగును. పరువు, ప్రతిష్ఠలకు భంగం కలుగుట, వ్యసనములందు ఆసక్తి, అన్య స్త్రీలతో పరిచయం కలుగును. కేతువు షష్ఠమ స్థానములో సంచారము వలన కోర్టు, ఋణ సమస్యల నుండి విముక్తి,



తీర్థయాత్రలు చేయుట, రోగ విముక్తి, నూతన విచిత్ర వస్తువుల సేకరణ, తలచిన కార్యములు విజయవంతమగును. కేతువు పంచమ స్థాన సంచార సమయంలో అకాల భోజనం, భార్యాపుత్రులకు అనారోగ్యము, పుత్ర సంబంధమైన చింత, అనవసర ఆలోచనలు, అనుకున్న పనులు చేయలేకపోవడం, సరిఅయిన నిర్ణయం తీసుకోలేరు. రాహు లాభ స్థాన సంచార సమయంలో ఉద్యోగులకు ప్రమోషన్లు వస్తాయి. విదేశంలో ఉన్న మిత్రుల నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. రాజకీయ నాయకులకు మంచి అవకాశములు వస్తాయి. అమ్మవారి అనుగ్రహం లభిస్తుంది.

**ఏప్రిల్ :** పిల్లలు ఆర్థికంగా చేతికి అంది వస్తారు. సంతానం కోరుకనే దంపతులు శుభ వార్తలు వింటారు. ఖర్చులు అదుపులో ఉంటాయి. ఆరోగ్యం మెరుగు పడుతుంది. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. దైవంపై నమ్మకం, భక్తి పెరగుతాయి. చెడ్డ వ్యక్తులకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తారు. ప్రేమ వ్యవహారముల యందు అవరోధము, శత్రు నాశనము, గృహ ఛిద్రములు, అకాల భోజనం, సరిగా నిద్రపట్టక పోవుట. భార్య తరపు బంధువులను కలుసుకొనుట జరుగును. కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరములు కొంటారు. విద్యార్థులు అనుకున్న ఫలితములు సాధిస్తారు. అన్నదమ్ముల నుండి సహకారం లభించును. స్త్రీలతో విరోధం. తల్లి ఆరోగ్య లోపములు, ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. కుటుంబంలో స్త్రీల మధ్య విరోధం వలన మానసిక అశాంతికి గురి అగుదురు. న్యాయవాదులను కలుసుకుంటారు.

**మే :** మీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ గుర్తింపు, అధికార హోదా లభిస్తుంది. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అవసరములకు ధనం సరిపోక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. భార్యకు అనారోగ్యం కలుగును. చెడు వ్యసనములపై కోరిక కలుగుతుంది. చెడు అలవాట్లు ఉన్న వ్యక్తులతో స్నేహం చేస్తారు. ఉప యోగంలేని ఖర్చులు చేస్తారు. ఋణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. విద్యార్థులు ఉన్నతవిద్య కొరకు విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. కంప్యూటర్, ఫైనాన్స్ రంగంలో ఉద్యోగ ప్రయత్నం చేయువారి ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉపాధ్యాయులు, న్యాయవాదులకు కీర్తి, గుర్తింపు వస్తుంది. నిరుద్యోగులకు ఆశాభంగము కలుగును. కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది.

**జూన్ :** ముఖ్యమైన వ్యవహారములలో ఎదురైన ఆటంకములు పరిష్కారం అగును. ఆరోగ్య వాహనముల విషయంలో జాగ్రత్త అవసరం. నూతన వ్యక్తులతో పరిచయాల



Dr Edupuganti Padmaja Rani

ఏర్పడతాయి. దూర ప్రాంతముల నుండి ముఖ్యమైన వార్తలు వస్తాయి. ఆస్తి వ్యవహారములు పరిష్కారం జరిగి లబ్ది పొందుతారు. సినీ, కళారంగంలోని వారికి విదేశీ అవకాశములు వస్తాయి. అదనపు ఆదాయం కొరకు ప్రయత్నం చేస్తారు. ప్రముఖులను కలుసుకొని కీలకమైన విషయాలు చర్చిస్తారు. మీ వాక్చాతుర్యంతో అధికారుల మెప్పు పొందుతారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. దీర్ఘకాలిక ఋణములు తీర్చే ప్రయత్నం చేస్తారు. దుష్టులతో సహవాసం చేస్తారు. ఫైనాన్స్ కంపెనీల ద్వారా ధనం వస్తుంది.

**జూలై :** కుటుంబంలో పెద్ద వయస్సులో ఉన్న స్త్రీల ఆరోగ్యం క్షీణిస్తుంది. కుటుంబంలో స్త్రీల మధ్య మనఃస్పర్థలు ఎక్కువ అగును. వృత్తిలో సహ ఉద్యోగుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారములకు కొన్ని రోజులు దూరంగా ఉండాలనే ప్రయత్నం చేస్తారు. విద్యార్థులు ఉన్నతవిద్యకొరకు చేయు విదేశీ ప్రయత్నములు ఫలిస్తాయి. చెడ్డవారి స్నేహం వలన అనవసర ఖర్చులు ఎక్కువ అవుతాయి. ఋణ ప్రయత్నములు వాయిదా పడతాయి. స్థిరాస్థులు తాకట్టు పెట్టి ఋణము కొరకు ప్రయత్నము చేస్తారు. అధికారులకు లంచం ఇచ్చి మీ పనులు పూర్తి చేసుకుంటారు. మధ్యవర్తుల చేతిలో మోసపోతారు.

**ఆగష్టు :** వృత్తిలో చిక్కులు ఏర్పడును. పదవీ భంగము లేదా బదిలీలు వంటివి జరుగును. కోర్టు సమస్యలు వాయిదా పడును. తలపెట్టిన పనులుయందు అవరోధము. కీర్తి ప్రతిష్టలకు భంగము కలుగును. పెద్దలు, అధికారుల ఆగ్రహమునకు గురి అగుదురు. బంధువుల రాకపోకల వలన అధిక ధనవ్యయము. శత్రువులతో విరోధము. వినరాని మాటలు వినుట. శిరోవేదనము, విద్యార్థులు ఉన్నతవిద్యలో ప్రవేశం చేయు ప్రయత్నములు నెరవేరును. భార్యకు అనారోగ్యము కలుగును. స్థిరాస్థులకు సంబంధించిన ఒప్పందాలు జరుగుతాయి. కొత్త పెట్టుబడులకు అనుకూల కాలం. గతంలో జరిగిపోయిన ఒక సంఘటన గుర్తుకు వచ్చి బాధపడతారు. అనారోగ్యంతో ఉన్న బంధువులను పరామర్శిస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**సెప్టెంబర్ :** శారీరికమైన, మానసిక ఇబ్బందులు ఎదురగును. జీవిత భాగస్వామితో సంఘర్షణలు, బంధు మిత్రుల నిరాదరణకు గురి అగుదురు. మధ్యవర్తిగా వ్యవహరించి నష్టపోవుదురు. ఉద్యోగంలో మార్పు కొరకు చేయు ప్రయత్నాలు వాయిదా పడును. విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఇష్టంలేకపోయినా కొందరు



బంధువులకు ఆర్థిక సహాయం చేయవలసి వస్తుంది. ఇతరుల మాటలు నమ్మి మోసపోవుదురు. చెడ్డవారితో స్నేహం చేస్తారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారమునకు వస్తారు. కోర్టు వ్యవహారములు రాజీకి వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు హోదా పెరుగుతుంది.

**అక్టోబర్ :** మీ సంతానంలో ఒకరికి విదేశం పంపే ప్రయత్నములు ఫలిస్తాయి. అజీర్ణ, చర్మ సంబంధ వ్యాధులు బాధిపెడతాయి. అన్నదమ్ములు, చిన్ననాటి స్నేహితులు సహకరిస్తారు. గృహ నిర్మాణం కొరకు స్థలం సమకూర్చుకుంటారు. స్థాన చలనం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల చదువు కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. చెడు వ్యసనములపై కోరిక కలుగుతుంది. తల్లి తరపు బంధువులతో గొడవలు వస్తాయి. వృత్తిలో గుర్తింపు, గౌరవం పెరుగుతాయి. అదనపు ఆదాయం కొరకు ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులకు ప్రజలనుండి మద్దతు లభిస్తుంది. నూతన వ్యాపారములు ప్రారంభించే ప్రయత్నాలు చేస్తారు.

**నవంబర్ :** దూర ప్రాంతములలో ఉద్యోగము కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామికి ఉద్యోగం లభిస్తుంది. తండ్రి ద్వారా ధనం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం కొరకు ప్రయత్నం చేయువారి ఆశలు నెరవేరును. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ వస్తుంది. వ్యాపార భాగస్తులు చెడ్డవారి ప్రోత్సాహంతో మీకు వ్యతిరేకంగా పనిచేస్తారు. గతంలో చేసిన పొరపాట్లకు పెద్ద మొత్తంలో మూల్యం చెల్లించవలసి వస్తుంది. ఋణములు తీర్చే ప్రయత్నం చేస్తారు. స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. రాజకీయ నాయకులకు నూతన పదవి లభిస్తుంది. ప్రజల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. తండ్రికి అనారోగ్యం కలుగును.

**డిశంబర్ :** వృత్తి వ్యవహారములలో వేగం పెంచుతారు. తొందరగా పనులు పూర్తి చేస్తారు. చిన్న విషయానికి కూడ కోపం, అసహనమునకు గురి అవుతారు. ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటారు. శరీరమునకు గాయములు తగిలే అవకాశం ఉన్నది. అనారోగ్యంతో ఉన్న ఒక దగ్గరి బంధువును వైద్యశాలలో ఉంచుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి. ఫైనాన్స్, కంప్యూటర్ రంగంలో ఉన్నవారికి మంచి అవకాశములు వస్తాయి. జీవిత భాగస్వామికి ఆదాయం పెరుగుతుంది. వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. ప్రేమికులు వివాహ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు.



Dr Edupuganti Padmaja Rani

విద్యార్థులు ఉన్నతవిద్యలో చేరుటకు కావలసిన ఏర్పాటు చేస్తారు. ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. ఆర్థిక సమస్యలు పరిష్కారం అగును. స్త్రీలు సహకరిస్తారు.

**జనవరి :** వ్యక్తిగత హోదా పెరుగుతుంది. ఇంటా బయటా పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. విద్యార్థులకు, ఉపా ధ్యాయులకు గుర్తింపు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. బంధుమిత్రులను పరుష పదజాలంతో దూషిస్తారు. అక్రమ మార్గంలో ధనం సంపాదిస్తారు. పెద్ద మొత్తంలో ఋణం లభిస్తుంది. సంతానం అభివృద్ధి గురించి శ్రద్ధ తీసుకుంటారు. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. గుప్త వ్యాధులు బయటపడతాయి. కోర్టు వ్యవహారములు రాజీపడతాయి. స్వయంకృషితో కొత్త సమస్యలు ప్రారంభిస్తారు. రాజకీయ నాయకులకు నూతన పదవి లభిస్తుంది. మేథావులకు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం.

**ఫిబ్రవరి :** వృత్తి వ్యాపారములలో ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్యములు జరుగుతాయి. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. బ్యాంకుల నుండి ఋణము లభిస్తుంది. క్రీడాకారులకు మంచి అవకాశం వస్తుంది. పోటీలలో విజయం సాధిస్తారు. విదేశంలో ఉన్న బంధువుల నుండి సహాయం లభిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. పిల్లల అభివృద్ధి గురించి శ్రద్ధ తీసుకోవాలి. వ్యక్తిగత ఆరోగ్యం క్షీణిస్తుంది. తల్లితో విరోధం వస్తుంది. భార్య నుండి సహకారం లభిస్తుంది. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. విలువైన వస్తువులు సమకూరుతాయి.

**మార్చి :** శత్రువులపై విజయం సాధిస్తారు. క్రీడాకారులకు గుర్తింపు వస్తుంది. పోటీలలో విజయం సాధిస్తారు. వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. బంధువులతో కలసి శుభ కార్యములలో పాల్గొంటారు. కుటుంబ పెద్ద ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించండి. వృత్తి నిందలు వస్తాయి. అక్రమ ఆదాయం లభిస్తుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. విద్యావంతురాలైన స్త్రీతో పరిచయం అవుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. గృహ నిర్మాణం చేస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. గౌరవం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుపడుతుంది.





# మకరరాశి ఫలితములు

**ఉత్తరాషాఢ 2,3,4 పాదములు శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము బో, జా, జీ, జూ, జే, జో, ఖా, గా, గీ అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 08 - వ్యయం 08 | రాజపూజ్యం 07 - అవమానం 02 |

ఈ రాశి వారికి ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు చతుర్థ స్థానమందు తదుపరి సంవత్సరం చివరి వరకు పంచమ స్థానమందు సంచారము చేయును. గురువు చతుర్థ స్థాన సంచారములో విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేయు విదేశీ ప్రయత్నములు ఫలిస్తాయి. గృహ నిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థులు అమ్ముడుపోతాయి. గురువు పంచమ స్థాన సంచారము వలన సంతాన వృద్ధి, ఋణ విముక్తి. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మనస్సులో ఉన్న కోరికలు నెరవేరును. 15.05.2012 వరకు శని రాజ్య స్థానమందు తదుపరి 03.08.2012 వరకు భాగ్య స్థానమందు మరల సంవత్సరాంతము వరకు దశమ స్థానమందు సంచారము చేయును. శని దశమ స్థాన సంచార సమయంలో ఉత్తమ కర్మలు చేయించును. ధర్మానికి పోరాడుతారు. అధికారంలో ఉన్నవారితో సత్సంబంధాలు ఏర్పడతాయి. కళాకారులకు గుర్తింపు వస్తుంది. రాహువు 23.12.2012 వరకు లాభ స్థానమందు కేతువు పంచమ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు రాజ్య స్థానమందు, కేతువు చతుర్థ స్థానమందు సంచారము చేయును. లాభ స్థానమందు రాహువు సంచారము వలన ధన ఆదాయం పెరుగును. శుభకార్య ప్రయత్నములు ఫలించును. విదేశంలో ఉన్న బంధుమిత్రుల నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు వస్తాయి. అదనపు ఆదాయం లభిస్తుంది. రాజకీయ నాయకులకు పదవీ లాభం. స్త్రీ దేవతలను ఆరాధించే వారికి అమ్మవారి అనుగ్రహం కలుగుతుంది. కులాంతర వివాహములు జరిగే అవకాశం ఉంటుంది. రాహువు రాజ్య స్థానములో సంచరించే సమయంలో శుభ అశుభ ఫలితములు మిశ్రమంగా ఉంటాయి. కేతువు పంచమ స్థాన సంచారము వలన



Dr Edupuganti Padmaja Rani

అకాల భోజనం, భార్యాపుత్రులకు అనారోగ్యము, మిత్రులతో విరోధము, సరియైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం జరుగును. చతుర్థ స్థానంలో కేతువు సంచారము వలన సుఖం లేకపోవుట, స్థానభ్రంశము, స్థిరాస్థులు, వాహనములు విక్రయించుట జరుగును. విద్యార్థులు పరీక్షలలో అనుకున్న ఫలితములు సాధించ లేకపోవుట. రాజకీయ నాయకులకు పదవీ భంగము. ఉద్యోగస్థులు పై అధికారుల ఆగ్రహమునకు గురి అగుదురు.

**ఏప్రిల్ :** పిల్లల అభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. గృహ మార్పులకు స్థాన చలనము కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. విదేశములలో ఉన్న బంధుమిత్రుల నుండి సహాయ సహకారములు లభిస్తాయి. నిరుద్యోగులకు, విద్యార్థులకు పోటీ పరీక్షలయందు నిరాశ కలుగుతుంది. కుటుంబంలో పెద్ద వయస్సులో ఉన్న స్త్రీలు అనారోగ్యమునకు గురి అవుతారు. మిత్రుల సహకారంతో కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. రాజకీయ నాయకుల నుండి, అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనములు నడిపేవారు, ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. స్థిరాస్థులు కొనే ప్రయత్నా ఫలిస్తాయి. వృత్తిలో గౌరవం. బాధ్యతలు పెరుగుతాయి. కళాకారులకు, కంప్యూటర్ రంగంలోని వారికి నూతన అవకాశములు వస్తాయి. ప్రేమికుల మధ్య మనఃస్పర్థలు వస్తాయి.

**మే :** మీ యొక్క తండ్రి లేదా కుమారునికి గుర్తింపు గౌరవం ఉండే పదవి లభిస్తుంది. జీవిత భాగస్వామికి ఉద్యోగం వస్తుంది. మేధావులు, ఉన్నత విద్యావంతులు, అయినవారి సలహాలు స్వీకరిస్తారు. తల్లి ఆరోగ్యం గురించి జాగ్రత్త పడాలి. బ్యాంకు ఉద్యోగులకు, కంప్యూటర్ రంగంలోని వారికి మంచి అవకాశములు వస్తాయి. దూర ప్రాంతంలో ఉన్న బంధువులను కలుసుకుంటారు. స్థిరాస్థులు అభివృద్ధి చేస్తారు. వివాహ ప్రయత్నములు వాయిదా పడతాయి. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. రాజకీయ నాయకులకు మంచి అవకాశములు వస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పై అధికారుల వలన చికాకులు ఏర్పడును. ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయ దర్శనం చేయుట మంచిది.

**జూన్ :** స్నేహితులకు ధనం సహాయం చేసి వారి కొరకు అయినవారిని దూరం చేసుకుంటారు. భాగస్వామ్య వ్యాపారంలో చికాకులు ఎదురవుతాయి. రాజకీయ నాయకులు ఇష్టంలేని వ్యక్తులతో కలసి పనిచేయవలసి వస్తుంది. ఆర్థిక పరిస్థితి సానుకూలంగా ఉంటుంది. కోర్టు కేసులు పరిష్కారదిశకు చేరుకుంటాయి. చిట్



ఫండ్స్, ఫైనాన్స్ రంగంలోని వారు ఖాతాదారుల నుండి ఒత్తిడి ఎదుర్కొనవలసి వస్తుంది. ఊహించని సంఘటనలు మనసుకు బాధ కలిగిస్తాయి. యువతీ యువకులు ప్రేమ విషయంలో తొందరపడి నిర్ణయాలు తీసుకొనుట మంచిదికాదు. ఆరోగ్య విషయాలలో శ్రద్ధ అవసరం. ధనం నిజాయితీగా సంపాదింతే మార్గాల గురించి అన్వేషిస్తారు. వాహనములు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. పరిచయంలేని స్త్రీలతో జాగ్రత్తగా ఉండండి.

**జూలై :** ఆధ్యాత్మికమైన విషయాలలో ఆసక్తి కనబరుస్తారు. న్యాయ సంబంధ విషయాలు చర్చిస్తారు. ఉమ్మడి కుటుంబ విషయాలు అనుకూలంగా ఉంటాయి. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశం ఉన్నది. నమ్మినవారిచే మోసగించబడతారు. స్త్రీలతో నూతన పరిచయాలు తగవు. భార్యకు అనారోగ్యం, వ్యాపార భాగస్తులతో విరోధం. ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. సంతానం కోరుకునే దంపతులకు నిరాశ కలుగవచ్చు. విదేశీ బంధువులు సహకరిస్తారు. స్త్రీలతో శత్రుత్వం వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు జరుగును. శుభకార్య ప్రయత్నాలు వాయిదా పడును. సహ ఉద్యోగుల నుండి సహకారం తగ్గును.

**ఆగస్టు :** వృత్తి ఉద్యోగాలలో ప్రత్యర్థులకన్నా ముందుంటారు. భార్యాభర్తల మధ్య విభేదములు తారస్థాయికి చేరును. ఆశించిన ధనం సకాలంలో అందకపోవుట వలన అయిన వారితో మాట పడవలసి వస్తుంది. తండ్రి ఆరోగ్యం మందగిస్తుంది. దేవాలయాలు అభివృద్ధి పరచుటలో శక్తి కొలది కృషి చేస్తారు. మానసిక ప్రశాంతతకు దైవప్రార్థనకు మించినది ఏదీ లేదని గుర్తిస్తారు. పిల్లల అభివృద్ధి కొరకు దృష్టి సారిస్తారు. నిజాయితీగా ధనం సంపాదించే ప్రయత్నాలు చేస్తారు. ఇతర స్త్రీలపై వ్యామోహం పెరుగుతుంది. పాత బాకీలు తీర్చాలనే మీ ప్రయత్నం నెరవేరదు. పుణ్యనదీ స్నానము. ఇష్టదైవ దర్శనము జరుగును. మీలో ఉన్న చెడు ఆలోచనలకు స్వస్తి చెప్పి మంచి మార్గంలో నడవాలని ప్రయత్నం చేస్తారు. దూర ప్రాంతంలో ఉన్న మిత్రుల నుండి ఒక శుభవార్త వింటారు.

**సెప్టెంబర్ :** అనవసరంగా భయాందోళనలకు గురి అగుదురు. అనారోగ్యము కలుగును. అధికారుల వలన భయము, బంధువులతో కలహములు సంభవించును. బంధువుల రాకపోకల వలన ఖర్చులు ఎక్కువ అగును. వినరాని మాటలు వినవలసి వస్తుంది. వృత్తిలో విఘ్నములు కలుగును. అనుకున్న పనులు అతికష్టము మీద పూర్తి అగును. పుత్రుల ద్వారా ధన లాభములు కలుగును. కొత్త విషయాలు తెలుసుకునే



Dr Edupuganti Padmaja Rani

ప్రయత్నం చేస్తారు. విద్యార్థులు అదనపు కోర్సులు నేర్చుకుంటారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షలలో నిరాశ కలుగుతుంది. శుభ కార్యములకు విఘ్నం కలుగును. ధర్మకార్యములకు విఘ్న కలుగును. కుటుంబంలో నష్టములు జరుగును. కష్టముల నివారణకు ప్రతి రోజూ సూర్య నమస్కారములు చేసుకొనుట మంచిది.

**అక్టోబర్ :** మంచివారితో సాంగత్యము, గురు సమానులైన వారి సలహా స్వీకరిస్తారు. మనస్సులో భక్తి భావం పెరుగుతుంది. భగవంతునిపై నమ్మకం కలుగుతుంది. సంతానం కోరుకునే దంపతులు శుభవార్తలు వింటారు. బంధువులుతో కలసి తీర్థయాత్రలు చేయుదురు. కార్యసిద్ధి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు కలుగును. మీ కుటుంబంలో ఒకరికి సంఘంలో గుర్తింపు, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. అన్య స్త్రీల ద్వారా లాభం పొందుతారు. భార్యకు అనారోగ్యం కలుగను. ఆత్మీయుల నుండి వియోగము కలుగును. ప్రేమికుల మధ్య ఎడబాడ వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు అధిక వత్తిడి ఉంటుంది. కంప్యూటరు రంగంలోని వారికి ఆర్థిక రంగంలో ఉన్నవారికి మంచి అవకాశములు వస్తాయి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి. అనవసర ప్రయాణములు విసుగును కలిగిస్తాయి.

**నవంబర్ :** ఇతరుల సమస్యలు పరిష్కరించబోయి మీరు సమస్యలలో ఇరుక్కుంటారు. మీ కుటుంబంలో ఒకరికి ఆకస్మిక ప్రమాదం జరుగుతుంది. స్థిరాస్థులకు సంబంధించి బంధువులతో గొడవలు జరుగుతాయి. అనవసర ఆవేశములకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండండి. ఇతరుల గొడవలలో తలదూర్చవద్దు. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోండి. మీ సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధి, గౌరవం కలుగును. అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు. ప్రేమికులు మానసికంగా దూరం అవుతున్నాం అనే భావనకు గురి అవుతారు. అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు వస్తాయి. శుభ కార్య ప్రయత్నములు నెరవేరును.

**డిశంబర్ :** నూతన పదవీ లాభం. ప్రభుత్వం ద్వారా ధన లాభం. ప్రభుత్వం ద్వారా జరుగవలసిన పనులు పూర్తి అగును. రాజకీయ నాయకుల అండదండలు లభిస్తాయి. వృత్తిలో మార్పుకు, ట్రాన్సఫర్లకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. స్థిరాస్థులపై పెట్టుబడును పెడతారు. దూర ప్రాంతములకు వెళ్ళవలసి వస్తుంది. మీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. విదేశములలో ఉన్న మీ సంతానం నుండి లాభదాయకమైన సంతోషకరమైన వార్తలు వింటారు. మీ కుటుంబంలో ఒకరు చెడు



మార్గంలో నడుస్తున్నారన్న విషయాన్ని గమనిస్తారు. కుటుంబంలో స్త్రీల మధ్య విరోధం వలన కలత చెందుతారు. విద్యార్థులు పురోభివృద్ధి సాధిస్తారు. దేవీ పూజలు ఫలిస్తాయి. ప్రేమికుల మధ్య మనఃస్పర్థలు వస్తాయి. నూతన పరితయాలు లాభిస్తాయి.

**జనవరి :** దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. వైద్య సంబంధ ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులు దూరం అవుతారు. విద్యార్థులు చదువులో వెనుకబడతారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. ఋణముల నుండి విముక్తి లభిస్తుంది. స్థానభ్రంశము. బంధువులకు అనారోగ్యము, మిత్రులతో విరోధం. ధన నష్టం, శరీరమునకు దెబ్బలు తగులును. రక్త సంబంధ వ్యాధులచే బాధ పడుదురు. దుష్టులచే పీడ. వృత్తిలో విఘ్నములు, పాప కృత్యములపై ఆసక్తి, విదేశ సంస్థలయందు ఉద్యోగ ప్రయత్నములు ఫలిస్తాయి. సినిమా, మీడియా రంగంలోని వారికి మంచి అవకాశములు వస్తాయి.

**ఫిబ్రవరి :** శరీరమునకు సుఖం లేకపోవుట. రాజకీయ నాయకులకు పదవీ భంగము, స్థానభ్రంశము. బంధు విరోధము. గర్భ సంబంధ రోగముల. తలచిన కార్యములు విఫలం అగుట. గృహ విక్రయం. మాతృ సంబంధ ఆస్తులకు నష్టములు. విద్యార్థులు పరీక్షలలో తక్కువ మార్కులు సాధిస్తారు. ఉద్యోగులు పై అధికారుల ఆగ్రహమునకు గురి అగుదురు. చెడ్డవారితో స్నేహము. సంతాన లాభం. వివాహ సంబంధముల నిశ్చయ మగును. విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ సంస్థలలో, కంప్యూటర్ రంగంలో ఉద్యోగ ప్రయత్నములు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది.

**మార్చి :** ఆదాయం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్ సంస్థల నుండి రావలసిన ధనం వస్తుంది. గృహంలో శుభకార్యములు వంటివి జరుగుతాయి. బంధుమిత్రులకు విందు పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం వస్తుంది. వివాహ సంబంధములు నిశ్చయం అగును. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. భార్యాభర్తల మధ్య ఉన్న విభేదములు తొలగిపోతాయి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు వస్తాయి. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారమునకు వస్తారు. సినిమా, మీడియా రంగంలోనివారికి మంచి అవకాశములు వస్తాయి. ఆర్థి, సమస్యలు పరిష్కారం అగును.

---

**సుఖ ప్రసవానికి**

ఆస్తి గోదావరీతీరే జంభలానామ దేవతా తస్యాః స్మరణమాత్రేణ విశల్యాగర్భిణీ భవేత్ జంభలాయై నమః 1 గంట



Dr.Edupuganti Padmaja Rani



# కుంభరాశి ఫలితములు

**ధనిష్ట 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 08 - వ్యయం 08 | రాజపూజ్యం 03 - అవమానం 05 |

ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు తృతీయస్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు చతుర్ద స్థానమందుండును. గురువు తృతీయస్థాన సంచారముతో పెద్దవారి నుండి, మిత్రులనుండి సహాయం లభిస్తుంది. మీరు చేయు మంచిపనులకు పదిమంది నుండి ప్రోత్సాహం లభిస్తుంది. గురువులకు ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం లభిస్థాయి. ఉద్యోగస్థులు అదనంగా శ్రమపడవలసి వస్తుంది. గురువు చతుర్దస్థాన సంచారం వలన బంధువుల వలన దుఃఖము, ద్రవ్యనష్టము. స్థిరాస్థులు సమకూర్చుకుంటారు. సంవత్సరాది నుండి 15.5.2012 వరకు శనిభాగ్య స్థానమందు తదుపరి 3.8.2012 వరకు అష్టమ స్థానమందు తిరిగి సంవత్సరాంతము వరకు భాగ్యమందు సంచారము చేయును. శని భాగ్యస్థాన సంచార సమయంలో శుభ కార్యములు వాయిదాపడుట, కుటుంబంలో నష్టములు, అవసరములకు చేతిలో ధనం లేకపోవుట, తండ్రిగార్కి అనారోగ్యము కలుగును. శని అష్టమస్థాన సంచారము వలన పశు, ధాన్య నాశనము. జీవనోపాధి కోల్పోవుట, కార్యహాని, అనారోగ్యం, అవమానములు. ప్రభుత్వ అధికారుల వలన భయము. ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఆకస్మిక బదిలీలు కొంతమందికి ఉద్యోగం కోల్పోవుట జరుగును. రాహువు 23.12.2012 వరకు రాజ్యస్థానమందు, కేతువు చతుర్దస్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు రాహువు భాగ్యస్థానమందు, కేతువు తృతీయ స్థానమందు సంచారం చేయును. రాహువు రాజ్యస్థాన సంచారం వలన బంధువులతో విరోధములు, పాపకృత్యముల వలన లాభములు. ఉద్యోగప్రాప్తి. మంచిచెడు ఫలితములు మిశ్రమంగా



ఉంటాయి. రాహువు భాగ్యస్థాన సంచారం వలన మానసిక వ్యాధులు, అనారోగ్యము, స్త్రీలతో కలహహములు, శుభకార్యములు వాయిదాపడుట, ఇష్టమైనవారు దూరం అగుదురు. కేతువు చతుర్దస్థాన సంచారం వలన స్థిరాస్తులు, వాహనములు అమ్మట, ధనహాని, సుఖం లేకపోవుట. విద్యార్థులు పరీక్షలు తప్పుట, ఉద్యోగస్థులు పై అధికారుల ఆగ్రహమునకు గురి అగుదురు.

**ఏప్రిల్ :** ఆకస్మిక ధనలాభం కలుగును. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. జీవితభాగస్వామికి వృత్తిలో హోదా పెరుగుతుంది. వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్థాయి. మీరుచేయు మంచి పనులకు బంధువుల నుండి మిత్రులనుండి సహాయం ప్రోత్సాహం లభిస్తుంది. తల్లిగార్కి అనారోగ్యం ఏర్పడుతుంది. భార్యతో విభేదాలు వస్తాయి. దూరప్రాంత ప్రయాణములకు అవకాశం వస్తుంది. కోర్టువ్యాపార వ్యవహారములు అనుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యములు నిశ్చయం అవుతాయి. కొత్తవిషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఉపాధ్యాయులకు, పండితులకు మంచి అవకాశములు వస్తాయి. వారి ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సభ్యుల అనారోగ్య కారణంగా ఎక్కువ ధనం ఖర్చుచేయవలసి వస్తుంది. కుటుంబ సమస్యల వలన భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**మే :** ఫైనాన్స్ వ్యాపారులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకొనుట మంచిది. ఆరోగ్యం బాగుపడుతుంది. సభలు సమావేశములలో పాల్గొని ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. ఇతరుల అభివృద్ధికి కృషి చేస్తారు. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. గతంలో మీవద్ద ఉపయోగం పొందినవారు మీకు వ్యతిరేకంగా చెడుప్రచారం చేస్తారు. కొన్ని ఆరోపణలు, అవమానములు ఎదుర్కొనవలసి వస్తుంది. మధ్యవర్తిగా వ్యవహరించి నష్టపోతారు. సమయానికి ధనం అందక పోవుట వలన ముఖ్యమైన పనులు వాయిదా పడును. దూరప్రాంతములో ఉద్యోగం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గర బంధువులతో కలసి ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొంటారు. మీరు ఇచ్చే సలహావలన ఇతరులు లాభపడతారు.

**జూన్ :** ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వాయిదా పడుతూ వస్తున్న పనులు పరిష్కారం అగును. గతంలో మీరు పడిన శ్రమకుతగిన ప్రతిఫలం అందుతుంది. మొండి



Dr Edupuganti Padmaja Rani

బాకీలకై న్యాయస్థానములను ఆశ్రయించ వలసి వస్తుంది. వైవాహిక జీవితంలో వచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నాలు విఫలం అగును. ప్రభుత్వ ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు తప్పనిసరి, ఉన్నతవిద్య నభ్యసించేవారు మంచిఫలితాలు పొందుతారు. గృహంలో విలువైన వస్తువులు సమకూరుతాయి, వాహనములు రిపేరు చేయిస్తారు. అనాధలకు, వికలాంగులకు సహాయ పడతారు. విదేశీ ప్రయత్నాలు నెరవేరుతాయి, నూతన పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు.

**జూలై :** గృహనిర్మాణం చేయాలనే ఆలోచన చేస్తారు. నూతన వ్యవహారంలో విజయం సాధిస్తారు. నూతన పెట్టుబడులకు అనుకూలం గాదు. ఆరోగ్యం, వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం, సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనవసర కోపతాపాలకు, వివాదములకు దూరంగా ఉండండి. ఉద్యోగస్తులు అదనపు బాధ్యతలు మోయవలసి వస్తుంది. మొండి బాకీలు వసూలు చేసే ప్రయత్నాలు చేస్తారు. ఇంటి వాతావరణం ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధువులతో మాటపట్టింపులు వస్తాయి. పెద్దల సలహాతో నూతన పనులు ప్రారంభిస్తారు.

**ఆగస్టు :** మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. దైవసంబంధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో మీరు ఆశించిన బదిలీలు మార్పులు జరుగుతాయి. ప్రయాణములు చేయునపుడు జాగ్రత్త అవసరం. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. గృహనిర్మాణము, భూమి కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగంలో పనిభారం అధికం అవుతుంది. వ్యాపార వ్యవహారములలో ఇతరుల జోక్యం వలన నష్టపోతారు. ఆర్థిక వ్యవహారములలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోండి. ఉపాధ్యాయులకు, లాయర్లకు మంచి అవకాశములు వస్తాయి. విద్యార్థులు కోరుకున్న కోర్సులలో ప్రవేశిస్తారు.

**సెప్టెంబర్ :** స్త్రీమూలక సౌఖ్యము కలుగును. ఊహించని విధంగా దూరపు బంధువులతో సంబంధం కలుపుకుంటారు. సహోద్యోగులతో సంబంధాలు మెరుగవుతాయి. ప్రతిపనిలోను జాప్యం జరుగుతుంది. ఆరోగ్య లోపముల వలన ధనం వ్యయం, స్త్రీలతో విరోధం, దూరప్రయాణములు చేయవలసి వస్తుంది. అధికారులతో శతృత్వం, భార్యకు అనారోగ్యం, కోర్టు సమస్యలు పరిష్కారం అగును. దైవసంబంధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మిత్రునికి సహాయం చేస్తారు. రక్తసంబంధీకులతో విభేదాలు వస్తాయి. వృత్తిలో శ్రమవత్తిడి ఎక్కువ అగును.



**అక్టోబర్ :** స్థిరాస్థి అభివృద్ధి చేసుకొనుటకు, గృహనిర్మాణముల కొరకు ఋణములు చేయవలసి వస్తుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు ఉన్న పెద్దలతో వివాదములు ఏర్పడును. విలువైన వస్తువులు సమకూరుతాయి. శుభ కార్యములవంటివి వాయిదాపడే అవకాశం ఉన్నది. నూతన పెట్టుబడుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. బంధువుల రాక సంతోషమును కలిగిస్తుంది. వృత్తివ్యాపార వ్యవహారములు సానుకూలంగా సాగుతాయి. అనుకోని సమస్యలు ఎదురైనా చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. భాగస్వామ్య ఒప్పందాలు రద్దుచేసుకొనుట మంచిది. దూరప్రయాణములు చేయునపుడు జాగ్రత్త వహించాలి.

**నవంబర్ :** భూ వివాదాలు పరిష్కారం అవుతాయి. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది నూతన ప్రయత్నాలు నిదానంగా పూర్తి అగును. ఇతరుల విషయంలో అతిగా జోక్యం చేసుకొనుట వలన అవమానములు పొందుతారు. వృత్తివ్యాపారములలో స్వల్పమార్పులు ఉంటాయి. దూరపు బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అదుతుంది. ఆర్థిక వ్యవహారములు లాభసాటిగా సాగుతాయి. రాజకీయ పారిశ్రామిక రంగముల వారికి అన్ని విధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యారంగంలో ఉన్న వారికి గౌరవము పెరుగుతుంది. పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. అనాధలకు శక్తికొలది సహాయపడతారు.

**డిశంబర్ :** పాతబాకీలు వసూలు అగును. మీ సమర్ధతకు తగిన గౌరవం పొందుతారు. లాయర్లు, ఉపా ధ్యాయులకు కీర్తి, గౌరవం పెరుగును. వీరికి ఆదాయం పెరుగును. విదేశీ ప్రయాణములకు అవకాశములు వస్తాయి. వృత్తిలో ఇతరుల జోక్యం వలన అసౌకర్యమునకు గురి అగుదురు. రక్తసంబంధీకులు సహకరిస్తారు. విద్యార్థులు, పరిశోధకులు అనుకున్న లక్ష్యం సాధిస్తారు. ఆకస్మిక ధనలాభం కలుగును. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చాలాకాలంగా వాయిదాపడుతున్న పనులు పూర్తి అగును. కంప్యూటరు రంగంలో ఉన్నవారికి మంచి అవకాశములు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం పెరుగుతుంది. మీరు మధ్యవర్తిగా ఉండి ఒక శుభకార్యం చేస్తారు. బంధువుల నుండి ప్రశంసలు వస్తాయి.



Dr Edupuganti Padmaja Rani

**జనవరి :** కుటుంబ చికాకులు ఎక్కువగా ఉంటాయి. మీ కుటుంబంలో ఒకరికి దూరప్రాంతంలో ఉద్యోగం వస్తుంది. వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీతో విరోధం వస్తుంది. ఇన్సూరెన్సుల ద్వారా, చిటిఫండ్స్ ద్వారా పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఆకస్మిక సంఘటనలకు సిద్ధంగా ఉండాలి. గతంలో చేసిన పొరపాట్లకు శిక్ష అనుభవించ వలసి వస్తుంది. గతంలో మీరు పెట్టిన పెట్టుబడిపై మంచి లాభములు వస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశములు వస్తాయి. కళాకారులకు విదేశీ అవకాశములు వస్తాయి. భార్యకు అనారోగ్యం ఏర్పడుతుంది. నూతన స్త్రీలతో పరిచయం కలుగుతుంది.

**ఫిబ్రవరి :** శుభకార్యముల కొరకు పెద్దమొత్తంలో ధనం వ్యయం అగును. దూరప్రాంత ప్రయాణములకు అవకాశం ఉన్నది. తండ్రికి అనారోగ్యం. ఇతరుల గురించి అనవసరంగా ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది. తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా నిదానంగా వ్యవహరించండి. స్త్రీల గురించి ఎక్కువ ధనంఖర్చు చేయవలసి వస్తుంది. విలువైన వస్త్రములు, బంగారు ఆభరణములు కొంటారు. కొన్ని ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలు వాయిదా పడతాయి. వాహనములు, గృహములు మరమ్మత్తులు చేయిస్తారు. ఆధ్యాత్మిక గురువుల సలహాలు స్వీకరిస్తారు. ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. నిరుద్యోగులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగం వస్తుంది, కంప్యూటర్ రంగంలో ఉన్నవారు ఉద్యోగం మారే సూచనలు ఉన్నాయి. మధ్యవర్తిగా ఉండడం వలన నష్టపోతారు.

**మార్చి :** సహూద్యోగులను నమ్మి మోసపోవుదురు. ప్రభుత్వ ఉద్యోగులు విమర్శల నెదుర్కొంటారు. స్థానభ్రంశము లేదా పదవి గండము వంటి సంఘటనలు జరుగవచ్చును. కొత్త పనులు ప్రారంభించుటకు అనుకూలం కాదు. ప్రభుత్వ వ్యవహారాలలో జాగ్రత్తగా వ్యవహరించ వలసి ఉన్నది. కుటుంబ కలహములు ఎక్కువగా ఉంటాయి. స్థిరాస్తుల విలువ పెరిగి వాటిపై ఆదాయం లభిస్తుంది. సౌకర్యముల కొరకు ఖరీదైన వస్తువులు కొంటారు. శుభ కార్యములు అతికష్టం మీద పూర్తి అగును. విందువినోదములకు ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. విద్యార్థులు ఆశించిన ఫలితాలు పొందుతారు. నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగం లభిస్తుంది. ఆర్థిక సమస్యలు ఎక్కువ అగును.





# మీనరాశి ఫలితములు

**పూర్వాభాద్ర 4 పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు**

**మీ పేరులో మొదటి అక్షరము ది, దు, శ్యం, ఝా, ధా, దే, దో, చా, చి అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి అగును.**

| | |
|---|---|
| ఆదాయం 05 - వ్యయం 14 | రాజపూజ్యం 06 - అవమానం 05 |

ఉగాది నుండి 16.05.2012 వరకు గురువు కుటుంబ స్థానమందు తదుపరి సంవత్సరాంతము వరకు తృతీయ స్థానమందు సంచారము చేయును. గురువు ద్వితీయ స్థానసంచారము వలన కుటుంబ సౌఖ్యము, ధనలాభము. వృత్తియందు ఆదాయం పెరుగును. మాటకు విలువ పెరుగుతుంది. గృహంలో శుభ కార్యములు జరుగును. గురువు తృతీయ స్థానమందు సంచారము వలన వృత్తిలో మార్పులు. బంధుమిత్రుల సహకారం, నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశములు వస్తాయి. 15.5.2012 వరకు శని అష్టమ స్థానమందు, 3.8.2012 వరకు సప్తమ స్థానమందు తిరిగి సంవత్సరాంతము వరకు అష్టమ స్థానమందు సంచారము చేయును. శని అష్టమ స్థానసంచారము వలన పశుధాన్య నష్టము, అనారోగ్యం, జీవనోపాధి కోల్పోవుట, అవమానములు. ప్రభుత్వ అధికారుల వలన భయం, ఉద్యోగులకు బదిలీలు వంటి నష్టములు జరుగును. శని సప్తమ స్థానసంచారము వలన పరదేశ గమనము, భార్యతో ఎడబాటు, సుఖంలేకపోవుట జరుగును. ఉగాది నుండి 23.12.2012 వరకు రాహువు భాగ్యస్థానమందు, విక్రమ స్థానమందు కేతువు తదుపరి సంవత్సరం చివరి వరకు అష్టమ స్థానమున రాహువు కుటుంబ స్థానమున కేతువు సంచారము చేయును. భాగ్యస్థానమున రాహు సంచారము వలన స్త్రీలతో కలహములు. శుభకార్య యత్నములు వాయిదా పడును. చెడువార్తలు వినవలసి వస్తుంది. రాహువు అష్టమస్థాన సంచారం వలన ఆర్థిక ఇబ్బందులు, ఋణములు చేయవలసి వస్తుంది. ప్రయాణములలో ప్రమాదములు, అవమానములు జరుగును. స్థలమార్పు, కుటుంబ సభ్యులకు



Dr. Edupuganti Padmaja Rani

అనారోగ్యం, కోర్టు సమస్యలలో చిక్కుకొనుట, నిందలు నేరారోపణలు వంటి సమస్యలు ఎదుర్కో వలసి వస్తుంది.

**ఏప్రిల్ :** మీ సమర్ధతకు తగిన గుర్తింపు వస్తుంది. శాస్త్రవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఒక ఆధ్యాత్మిక గురువును కలుసుకుంటారు. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. శుభ కార్యముల గురించి చర్చిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. ఉపాధ్యాయులకు గుర్తింపు గౌరవం కలుగుతుంది. నూతన పరిచయాలు ఏర్పడతాయి. అధికారంలో ఉన్న స్త్రీలు సహకరిస్తారు. ప్రేమికులు పరస్పరం ఒక అంగీకారమునకు వస్తారు. కోర్టు ఋణ సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. చెయ్యని తప్పులకు సంజాయిషీ ఇవ్వవలసి వస్తుంది. కుటుంబంలో పెద్దవయసులో ఉన్నవారి ఆరోగ్యం గురించి శ్రద్ధతీసుకొనవలసి వస్తుంది. చెడు వార్తలు వినవలసి వస్తుంది. అధిక శ్రమ వలన స్వల్ప అనారోగ్యమునకు గురి అవుతారు. దంత, చెవికి సంబంధించిన వ్యాధులు బాధిస్తాయి.

**మే :** వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావంతురాలైన ఒకస్త్రీతో పరిచయం కలుగుతుంది. నూతన విద్యలు నేర్చుకునే ప్రయత్నం చేస్తారు. కళాకారులకు విదేశీ అవకాశములు వస్తాయి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం లభించుట వలన కుటుంబ ఆదాయం పెరిగి ఆర్థిక సమస్యలు పరిష్కారం అగును. ఋణ ప్రయత్నములు ఫలించును. వాహనములు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. కుటుంబంలో స్త్రీలకు అనారోగ్యములు. అత్తవారి తరుపు బంధువులతో విరోధములు, దూరప్రయాణములు చేయవలసి వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. నిరుద్యోగులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం సాధిస్తారు.

**జూన్ :** బంధు మిత్రులను కలుసుకుంటారు. శరీర ఆరోగ్యం బాగుంటుంది. ధనప్రాప్తి, సంతాన సౌఖ్యము. తలచిన కార్యములు విజయవంతమగును. శత్రువులపై విజయం లభిస్తుంది. పుణ్యకార్యములయందు పాల్గొంటారు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉపాధ్యాయులకు, లాయర్లకు గుర్తింపు వస్తుంది. వీరి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగస్తులు చెయ్యని తప్పులకు శిక్ష అనుభవించ వలసి వస్తుంది. ఆకస్మిక బదిలీలవంటివి జరుగును. తండ్రిగారి ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించ వలసి



వుంటుంది. దూరప్రయాణములు కలసి వస్తాయి. గతంలో చేసిన పొరపాట్లకు శిక్ష అనుభవించ వలసి వస్తుంది.

**జూలై :** బంధువులతో వైరము, వాహనముల వలన ఇబ్బందురు, మానసిక ఆందోళన. ప్రేమ వ్యవహారములకు అవరోధములు. గృహంలో కలహములు, అకాల భోజనం, తలచిన పనులకు ఆటంకములు, నిద్రపట్టకపోవటం, శిరోవేదన, సుఖము లేకుండుట, చెడు వ్యవసములపై ఆసక్తి, స్త్రీలను రహస్యంగా కలుసుకొనుట, భార్యతో విరోధము. సహూద్యోగుల నుండి వ్యతిరేకత, వృత్తి భంగము కలుగును. కావున ఈరాశివారు శివునికి అభిషేకం, సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయం దర్శించిన చికాకులు తొలగును. ప్రతిరోజు సూర్యనమస్కారం చేసుకొనుట వలన మంచి ఆరోగ్యం కలుగును.

**ఆగస్టు :** మీలో ఉన్న పాండిత్యమునకు ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. సంఘంలో పేరుప్రతిష్టలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. ఆధ్యాత్మిక గురువుల ఆశీర్వాదం లభిస్తుంది. మీరుచేయు మంచి కార్యములకు మేధావుల సహకారం లభిస్తుంది. ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. నూతన వాహన వస్త్ర లాభము. గృహంలో విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్యలో చేరే ప్రయత్నాలు ఫలిస్తాయి. భార్యతో విభేదములు వస్తాయి. సహూద్యోగుల నుండి వ్యతిరేకత వస్తుంది. గృహంలో మార్పులు చేస్తారు. స్థిరాస్తులు సమకూరును. ఈనెల ఈరాశివారు హనుమాన్ ఆలయం దర్శించి హనుమాన్‌చాలీసా పారాయణం చేయుట వలన శుభ ఫలితములు కలుగును.

**సెప్టెంబర్ :** నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. శరీర ఆరోగ్యం బాగుపడుతుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. చేయు పనులలో అభివృద్ధి, ధనధాన్య వస్త్రలాభము కలుగుతూ అన్నింటా విజయం కలుగును. పురాణ శ్రవణం, ప్రభుత్వ ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, వాహన సౌఖ్యం కలుగును. భార్యకు అనారోగ్యం కలుగును. వాహనములు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. శుభకార్యములు వాయిదా పడును. చెడువార్తలు వినవలసి వస్తుంది. ఈరాశివారు ఈనెల విఘ్నేశ్వరుని పూజించుట వలన సంకటముల నుండి విముక్తి లభిస్తుంది.



Dr Edupuganti Padmaja Rani

**అక్టోబర్ :** భూ, గృహానికి సంబంధించిన ప్రయత్నాలు ఫలించును. ఆకస్మిక ధనలాభము. విదేశీప్రయాణములు, కాంట్రాక్టుల వలన లాభములు కలుగును. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం, వివాహాది శుభకార్యములు అనుకోకుండా నిశ్చయం అగును. కోర్టు వ్యవహారములు పరిష్కారం అగును. ముఖ్యమైన కార్యములు నెరవేరును. ఇతరుల నుండి రావలసిన ధనం వచ్చును, వృత్తి ఉద్యోగములలో అనుకోని విధంగా ఆదాయం లభించును. అధికారులకు ఉన్నత పదవులు లభిస్తాయి. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. భార్యకు అనారోగ్యం కారణంగా దంపతుల మధ్య ఎడబాటు వస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీ వలన చికాకులు ఏర్పడును. స్థిరాస్తుల విషయంలో బంధువులతో తగాదాలు కలుగును.

**నవంబర్ :** ముఖ్యమైన ప్రయాణములు, శుభకార్యములు వాయిదా పడును. గృహ అవసరాల ఖర్చులు ఎక్కువ అవుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి. దూర ప్రాంత ప్రయాణములలో నూతన వ్యక్తులతో పరిచయం కలుగుతుంది. కోర్టు కేసులు పరిష్కారం అయ్యే సూచనలు కనిపిస్తాయి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. వాహనములు స్థలాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. చర్చా గోష్టులలో పాల్గొంటారు. భాగస్తులతో విభేదాలు, భార్యకు అనారోగ్య సమస్యలు కలుగును.

**డిశంబర్ :** ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెరుగుతాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది, ఆకస్మిక ధనలాభం, పరిశోధన చేయువారికి, కవులకు గుర్తింపు వస్తుంది. ఋణముల నుండి విముక్తి లభిస్తుంది. వృత్తి వ్యాపారములలో మార్పులకు అవకాశం ఉన్నది. క్రయవిక్రయాలలో అనుకున్న లాభం వస్తుంది. బంధుమిత్రునుండి శుభవార్తలు వింటారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వివాహ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులతో కలసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అగును. జీవితభాగస్వామి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. నూతన విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. నిరుద్యోగులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు.



**జనవరి :** వారసత్వంగా రావలసిన చరస్థిరాస్తులు వస్తాయి. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్స్‌ద్వారా పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. వ్యాపార అభివృద్ధికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దవారి నుండి సహాయసహకారములు లభిస్తాయి. వృత్తియందు మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులు, తమతోటివారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. కుటుంబంలో శుభ కార్యముల ప్రస్తావన వస్తుంది. క్రొత్తకాంట్రాక్టులు లభిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు వస్తాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు. ఒక ప్రముఖ ఆధ్యాత్మికవేత్తను కలుసుకొని వారి సలహాలు స్వీకరిస్తారు. పితృవిరోధం, తండ్రికి అనారోగ్యం, నూతన వస్త్రములు బంధువులకు కానుకగా ఇస్తారు.

**ఫిబ్రవరి :** బాధ్యతలు పెరుగుతాయి. స్త్రీకి సంబంధించిన వ్యవహారములలో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. సకాలంలో రావలసిన ధనం చేతికి అందుట వలన మీ అవసరములు తీరుతాయి. వివాహ శుభకార్యక్రమాలు నిశ్చయం అగును. బంధుమిత్రులతో కలసి విందువినోదములలో పాల్గొంటారు. విలువైన వస్తువులు సేకరిస్తారు. తండ్రిగారి ఆరోగ్యం కొరకు ధనం ఖర్చు చేస్తారు. వృత్తి వ్యాపారములలో ఆకస్మిక సంఘటనలు జరిగి మానసిక అశాంతికి గురి అవుతారు. గతంలో చేసిన పొరపాట్లకు శిక్ష అనుభవించ వలసి ఉంటుంది. మీరు రహస్యంగా ఉంచాలనుకున్న విషయం పదిమందికి తెలిసి అల్లరిపాలు అగుదురు. స్థిరాస్తులు కొనే ప్రయత్నం చేస్తారు. కుటుంబ ఖర్చులు పెరుగును. ప్రభుత్వాధికారుల సహాయం లభిస్తుంది.

**మార్చి :** ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. తల్లిదండ్రుల అవసరాలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. కుటుంబ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో ఏర్పడిన సమస్యలు తొలగించుకొనుటకు పెద్దమొత్తంలో ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. మీకుటుంబంలో ఒకరికి దూరప్రాంతంలో ఉద్యోగ అవకాశములు వస్తాయి. ఉద్యోక కారణాల వలన భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. మాటకు విలువ తగ్గ తుంది. అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడును. వివాహాది శుభకార్యముల వంటివి వాయిదా పడును. ఆకస్మిక సంఘటనల వలన అనుకున్న పనులు వాయిదా పడును, వ్యాపారస్థులకు ఆదాయం తగ్గుతుంది. ఆధ్యాత్మిక గురువు సలహాలు తీసుకుంటారు.

**D.T.P. & Page setup by : Maitreya Arts & Printers**
**Cherukupalli Nagalakshmi, Cell : 9908084797**



Dr Edupuganti Padmaja Rani